# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక
TELUGU DAILY NEWS PAPER

తెలంగాణ,  సంపుటి : 3  సంచిక :347  ఆదివారం 06- 10-2024 పేజీలు : 12,  వెల : 3 -

PUBLISHED FROM Hyderabad, Nalgonda, Karim Nagar, Warangal, Khammam,Vijayawada,Vishakhapatnam, Tirupathi


# మూసీ బాధితులకు పూర్తి అండ






- వారిని అన్ని విధాలుగా ఆదుకుంటాం
- రాజకీయ పబ్బం గడుపుకునే వారిని నమ్మొద్దు
- రెండులక్షలపైన ఉన్న రుణాలు చెల్లిస్తే..2 లక్షలు చెల్లిస్తాం
- పేదల కోసం చర్చించడానికి సిద్దంగా ఉన్నాం
- కాకా జయంతి సభలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్6 **తెలంగాణ కెరటం**మూసి నిర్వాసితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని, వారికి అన్ని విధాలుగా అండగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వారందరినీ ఆదుకుంటుందన్నారు. ఎవరినీ అనాధలను చేయబోమన్నారు. ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాదు.. ఎవరైనా వచ్చి రెచ్చగొడితే వారి మాటలను నమ్మొదని, వారి ఫామ్ హౌజ్‌లను కాపాడుకోవడానికే డ్రామాలాడుతున్నారని సీఎం విమర్శించారు. అలాగే రైతు రుణమాఫీ కాని వారు కలెక్టరేట్లో దరఖాస్తు చేయాలన్నారు. రెండు లక్షలపైగా ఉన్న రుణాల్లో పై మొత్తం చెల్లిస్తే ప్రభుత్వం 2లక్షలు చెల్లిస్తుందని అన్నారు. ఇంత కచ్చితంగా మిగతా 2లో

## మహారాష్ట్ర పర్యటనలో ప్రధాని మోడీ

మాతా జగదంబ ఆలయంలో ప్రత్యేక పూజలు



## టీటీడీలో ప్రక్షాళన ప్రారంభించాం

- భక్తుల మనోభీష్టం మేరకు అత్యుత్తమ సేవలందిస్తాం
- సీఎం నారా చంద్రబాబు నాయుడు
- రూ.13.40 కోట్లతో నిర్మించిన వకుళమాత వంటశాలను ప్రారంభించిన సీఎం

వివరాలు 2లో



## కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

9.4కోట్ల రైతుల ఖాతాల్లో రూ.20వేలకోట్లు జమ

మహారాష్ట్రలో ప్రారంభించిన ప్రధాని మోడీ



ముంబై,అక్టోబర్6 **తెలంగాణ కెరటం** ప్రధాని నరేంద్ర మోదీ కిసాన్ సమ్మాన్ నిధి విడుదల చేశారు. మహారాష్ట్ర పర్యటనలో భాగంగా వాశింలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నిధుల విడుదలను ప్రారంభించారు. 18వ విడుతలో 9.4కోట్ల మంది రైతుల ఖాతాల్లో దాదాపు రూ.20వేలకోట్లు జమ కానున్నాయి. ఈ సందర్భంగా నమో షెత్కారీ మహాసమ్మాన్ నిధి యోజన సైతం ప్రారంభించారు. దేశవ్యాప్తంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం ఏటా రూ.6వేల చొప్పున మూడు విడుతల్లో కిసాన్ సమ్మాన్ నిధిని నేరుగా రైతుల ఖాతాల్లో సమ చేస్తున్న విషయం తెలిసిందే. తొలి విడుతలో ఏప్రిల్ జూలై మధ్య.. రెండో విడుతలో ఆగస్టు- నవంబర్.. మూడో విడుతలో డిసెంబర్-మార్చి మధ్య కేంద్రం సాయాన్ని రైతులకు అందిస్తున్నది. ఇక ఇప్పటి వరకు రూ.3.45 లక్షల

- మిగతా 2లో పేజిలో

## రేవంత్ సహా మంత్రులను వదిలేది లేదు

- పరువు నష్టం దావా వేసి కోర్టుకు ఈడుస్తాం
- రైతులను మోసం చేసి ఆగం పట్టించారు
- మూసీ బాధితులకు నిద్రలేకుండా చేశారు
- కందుకు రైతు ధర్నాలో బిఆర్ఎస్ నేత కెటిఆర్



రంగారెడ్డి,అక్టోబర్5 **తెలంగాణ కెరటం**

దిక్కుమాలిన మాటలు,రోతపుట్టించే మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఆయన మంత్రివర్గాన్ని విడిచిపెట్టే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా త్వరలోనే పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరులో మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన

- మిగతా 2లో పేజిలో

## ముగిసిన హర్యానా అసెంబ్లీ ఎన్నికలు

దాదాపు 61 శాతం పోలింగ్ నమోదు

90 స్థానాల్లో 1,031 మంది పోటీ



# మూసీ బాధితులకు పూర్తి అండ

(మొదటి పేజీ (తరువాయి))

బిజెపిలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయని అన్నారు. రైతులు వారిని నమ్ముకుంటే నట్టేట ముంచుతారని గుర్తుంచుకోవాలన్నారు. శనివారం నాడు కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..మూసీ నిర్వాసితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. మూసీ నిర్వాసితులు అధైర్యపడొద్దని.. ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. మూసీ బాధితులకు అండగా ఉన్నట్లు మాట్లాడే వారంతా పేదలకు ఏం చేద్దామో.. వారిని ఎలా ఆదుకుందామో చెప్పాలని కోరారు. ఇళ్లు ఇద్దామా.. డబ్బులు ఇద్దామా.. ప్రభుత్వ స్థలాలు ఇద్దామా.. అని విపక్ష నేతలను సీఎం ప్రశ్నించారు. హైదరాబాద్ నగరాన్ని నీటి ప్రమాదం నుంచి కాపాడాలని.. ప్రజల మంచి కోసమే ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. మూసీ దగ్గర ఉన్న వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరంలో ఒక్క కుటుంబమే లక్ష కోట్లు మింగిందంటూ కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు. మూసి బాధితులు అందరిని ఆదుకోవడానికి పట్టుమని రూ. పదివేల కోట్లు కూడా కావన్నారు. పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడబోదన్నారు. ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు సచివాలయానికి రావాలని.. ప్రజలకు ఏం చేద్దామో చర్చిద్దామని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మూసీ విషంతో బతుకుతున్న నల్లగొండను ఎలా ఆదుకోవాలో చర్చిద్దామన్నారు. ఇలాగే వదిలేసి మూసీని మూసేద్దామా? అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం 64 వేల కుటుంబాలను తరలించారని.. కేవలం 16వేల కుటుంబాలకే పరిహారం ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటిదే హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ చేస్తే ఈటెల రాజేందర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ పార్టీ అకౌంట్‌లో రూ. 1,500 కోట్లు ఉన్నాయని.. అందులోంచి మూసీ బాధితులకు రూ. 500 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. ఈ డబ్బులను మూసీ నిర్వాసితులకు పంచిపెడదా మన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలు ఉందని.. అందులోకి 500 ఎకరాలు దానం చేస్తే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని సీఎం అన్నారు.

కేటీఆర్‌కు జన్వాడలో 50 ఎకరాల ఫామ్ హౌజ్ ఉందని.. అందులో 25 ఎకరాలు ఇవ్వాలన్నారు. 'ఇవన్నీ దోచుకున్నవే కదా? మీ తాతల నుంచి వచ్చినవి కాదు కదా 2009 నుంచి మీ ఆస్తులు ఎలా పెరుగుతూ వచ్చాయి.' అని కేటీఆర్‌ను సీఎం రేవంత్ ప్రశ్నించారు. రేస్ కోర్సు బయటకు తరలిద్దామని.. అంబర్‌పేటలో ఉన్న పోలీస్ అకాడమిని బయటకు తరలిద్దామన్న సీఎం.. అందులో పేదలకు ఇళ్లు కట్టిద్దామని చెప్పారు. పేదలకు న్యాయం చేయడానికి ఒక కమిటీని వేస్తామని.. అందులో ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు, పొన్నం ప్రభాకర్‌ను సభ్యులుగా నియమిస్తామన్నారు. పేదల బాధ తనకు తెలుసునని.. ఏ పని చేసినా అడ్డుపడొద్దని రేవంత్ విజ్ఞప్తి చేశారు. కేటీఆర్ దీక్షపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. రెండు లక్షల వరకు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేశామని సీఎం పునరుద్ఘాటించారు. రెండు లక్షలపైన రుణం ఉన్న వారికి.. పైన డబ్బులు కడితే




మిగతావి ఇస్తామని చెప్పామన్నారు. రుణమాఫీ జరగలేదని కేటీఆర్ దీక్ష చేపట్టారని విమర్శించారు. రెండు లక్షల పైనున్న వాళ్లకు మాత్రమే రుణమాఫీ జరగలేదని సీఎం వివరించారు. రైతులు ఎవరూ వీరిని నమ్మొద్దని హితవు చెప్పారు రేవంత్. ఏమైనా సమస్యలుంటే కలెక్టర్‌ను కలిసి అడగాలని.. సమస్యను పరిష్కరిస్తారన్నారు. సోషల్ మీడియాతో అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నాయకులు కలలు కంటున్నారని.. చిల్లర పనులు చేస్తే చర్లపల్లి జైలుకు వెళతారని చురకలంటించారు సీఎం. ఇదే సమయంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు మంత్రి పదవిపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో వెంకట స్వామి కుటుంబం పాత్ర ఖచ్చితంగా ఉంటుందన్నారు. అంతేకాదు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మరుగున పడొద్దని కాకా ఆలోచించారన్నారు. సోనియాగాంధీ, ప్రణబ్ ముఖర్జీని ఒప్పించి టీఆర్ఎస్‌తో పొత్తు కుదిర్చారన్నారు. టీఆర్ఎస్‌కు 42 ఎమ్మెల్యే, 5 ఎంపీ సీట్లు ఇప్పించడానికి ప్రధాన కారణం కాకా నే అని అన్నారు. కాకా వల్లనే ఆనాడు బీఆర్ఎస్(టీఆర్ఎస్) బలపడిందన్నారు.


అధికారంలోకి వచ్చిన తరువాత అసూయతో కాకాను వదిలేశారని సీఎం విమర్శించారు. మల్లిఖార్జున ఖర్గే సూచనతో వివేక్ వెంకటస్వామిని తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకువచ్చానని రేవంత్ రెడ్డి చెప్పారు.

వెంకటస్వామి సూచన మేరకే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టారని.. తుమ్మిడి హట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్మిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ నిర్మించిన కాళేవ్వరం ప్రాజెక్టు మన కళ్లముందే కట్టడం, కూలిపోవడం కూడా జరిగిందని సీఎం విమర్శించారు.

# రేవంత్ సహా మంత్రులను వదిలేది లేదు

(మొదటి పేజీ (తరువాయి))

రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. దిక్కుమాలిన నోటలు, రోత పుట్టించే మాటలు మాట్లాడే ముఖ్యమంత్రిని విడిచిపెట్టం. నీ గబ్బు మాటలకు నీ మంత్రుల చెడ్డ మాటలకు సమాధానం చెబుతాం.ఇక నుంచి వదిలిపెట్టం. నాపై ఆరోపణలు చేసిన మంత్రిపై ఆల్రెడీ పరువు నష్టం దావా వేశాను. ముఖ్యమంత్రి మీద కూడా తొందర్లనే వేస్తా.. అడ్డగోలుగా మాట్లాడిన మంత్రిగారిని విడిపెట్టను.. క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టను. అటు క్రిమినల్, ఇటు సివిల్ డిఫమేషన్ రెండు సూట్లు వేస్తాను.. వదిలిపెట్టే ప్రసక్తే లేదు. తప్పే చేయనుప్పుడు ఎవని అయ్యకు కూడా భయపడం. ఏం చేసుకుంటవో చేస్కో అని మోదీకే చెప్పినం. ఈ చిట్టి నాయుడు ఎంత మనకు.. అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం



అయిండు. ఇక ఆగుతలేదు. పెద్దోని అయిపోయానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు అని కేటీఆర్ మండిపడ్డారు.

# మహారాష్ట్ర పర్యటనలో ప్రధాని మోడీ

ముంబై,అక్టోబర్5 ప్రస్తుతం మహారాష్ట్ర పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. వాశిమ్ జిల్లాలోని మాతా జగదంబ ఆలయాన్ని సందర్శించారు. అక్కడ నవరాత్రులు పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రజలందరూ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుతూ పూజ నిర్వహించారు. అనంతరం, గుడిలోని సంప్రదాయిక ఢోల్‌ను వాయించారు. స్థానిక సంస్కృతి సంప్రదాయాల్లో మోదీ ఉత్సాహంగా మమేకమవడం చూసిన స్థానికులు హర్షధ్వానాలు చేశారు. భక్తులందరూ జయజ యధ్వానాలు చేస్తూ అయ్యవారి నామస్మ రణలో తరించారు. ఈ సందర్భంగా ప్రధాని నవరాత్రి వేడుక గొప్పదనాన్ని కీర్తించారు. కోట్ల మంది ప్రజలు ఈ పండుగ సందర్భంగా అమ్మవారిని కొలిచి తరిస్తారని అన్నారు. కాగా, ఆలయ సందర్శన సందర్భంగా మోదీ వెంట మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కూడా ఉన్నారు. మోదీతో కలిసి పూజలో పాల్గొన్నారు. అనంతరం మోదీ.. సంత్ సేవాలాల్ మహరాజ్, సంత్ రామారావ్ మహరాజ్




సమాధులను సందర్శించి నివాళులు అర్పించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని బంజార జనులు సంస్కృతి, కళారూపాలను ప్రదర్శించే బంజారా విరాసత్ మ్యూజియంను ప్రారంభించారు. వ్యవసాయ, పశు సంవర్ధక శాఖలకు సంబంధించి రూ.23,300 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. రోజు ఉదయం నాదేండ్ ఎయిర్‌పోర్టులో దిగిన ప్రధాని హెలికాప్టర్ ద్వారా వాశిమ్ జిల్లాలోని మాతా జగదంబ మందిరాన్ని చేరుకున్నారు. తదుపరి ఆయన థానే, పూణెల్లో పలు మౌలిక వసతుల ప్రాజెక్టులు కూడా ప్రారంభిస్తారు.

## ముగిసిన హర్యానా అసెంబ్లీ ఎన్నికలు

చండీగఢ్,అక్టోబర్5 హరియాణా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమయం ముగిసింది. రాష్ట్రంలోని మొత్తం 90 స్థానాల్లో 1,031 మంది అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. శనివారం ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. సాయంత్రం 5 గంటల నాటికి దాదాపు 61 శాతం పోలింగ్ నమోదైనట్లు సమా చారం. ఈ నెల 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 68 శాతం ఓటింగ్ నమోదైంది. పదేళ్లుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న భాజపా.. హ్యాట్రిక్ కొట్టాలని ఉవ్విళ్లూ రుతోంది. అయితే.. దీర్ఘకాలంగా అధికారంలో ఉండటంతో ప్రజల్లో పెరిగిన వ్యతిరేకతతోపాటు కుల సమీకరణాలు ఆ పార్టీకి ఈసారి ప్రతికూలంగా మారే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. జాట్ లు, ఎస్సీల మద్దతుతో కాంగ్రెస్‌లో జోష్ నెలకొం ది. ఆ రెండు వర్గాలూ ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి భూపీం దర్‌సింగ్ హుడా నేతృత్వంలోని హస్తం పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు సంకేతాలు కనిపి స్తున్నాయి.

దేవవ్రత్,మాజీ రెజ్లర్, కాంగ్రెస్ అభ్యర్థి వినేశ్ ఫొగాట్, మాజీ ఉప ముఖ్యమంత్రి దుశ్యంత్ చౌటాలా, భారత సంపన్న మహిళ, స్వతంత్ర అభ్యర్థి సావిత్రి జిందాల్ తదితర ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.

# కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

(మొదటి పేజీ (తరువాయి))



కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసింది. కిసాన్ నిధులు సమ కాని రైతులు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని.

ఇందు కోసం అధికారిక వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కేంద్ర సూచించింది. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, రాజీవ్ రంజన్ సింగ్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్, మంత్రి సంజయ్ రాథోడ్ పాల్గొన్నారు. వెబ్‌కాస్ట్ ద్వారా దేశ వ్యాప్తంగా 732 కృషి విజ్ఞాన కేంద్రాలు (కెవికెలు), 1 లక్షకు పైగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, 5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్‌లతో సహా దాదాపు 2.5 కోట్ల మంది రైతులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. పీఎం కిసాన్ నిధుల విడుదల రోజును.. పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్‌గా జరుపుకుంటూ వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పథకం ద్వారా రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించి.. తద్వారా వారి జీవనోపాధిని పెంచడానికి ప్రభుత్వం చేస్తోందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాన్ని 24 ఫిబ్రవరి 2019న ప్రారంభించారు. ఈ పతకం కింద భూమి కలిగిన ప్రతి రైతుకు మూడు సమాన వాయిదాల చొప్పున సంవత్సరానికి రూ. 6,000 అందిస్తోంది. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకంలో భాగంగా ఇప్పటి వరకు 18 విడతలు నిధులు పంపిణీ చేయగా.. ఈ మొత్తం రూ. 3.45 లక్షల కోట్లు దాటిందని, దేశ వ్యాప్తంగా 11 కోట్ల మందికి పైగా రైతులు లబ్ది పొందారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# దేశవ్యాప్తంగా 5 రాష్ట్రాల్లో ఎన్ఐఏ సోదాలు

ఢిల్లీ: దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) సోదాలు చేపట్టింది. ఉగ్ర కుట్ర కేసుకు సంబంధించి 22 చోట్ల ఎన్ఐఏ అధికారులు సోదాలు చేస్తున్నారు .జమ్మూకాశ్మీర్, మహారాష్ట్ర సహా ఐదు రాష్ట్రాల్లో ఎన్ఐఏ సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మహారాష్ట్రలో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. యూపీ, అస్సాం, జమ్మూకశ్మీర్, ఢిల్లీ, మహారాష్ట్రలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.కాగా, గత నెలలో చైన్నెతో పాటు రాష్ట్రంలో 12 చోట్ల ఎన్ఐఏ అధికారులు విస్తృత సోదాలు నిర్వహించారు. సెల్‌ఫోన్లను, లెక్కలోకి రాని నగదును సీజ్ చేశారు. ఇస్ బత్ తహీర్ పేరిట ఉన్న నిషేధిత తీవ్ర వాద




సంస్థకు తమిళనాట యూట్యూబ్ ద్వారా ప్రచారం జరుగుతున్నట్టు ఇటీవల చైన్నై పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే. ఈ కేసును ఎన్ఐఏకు అప్పగించారు. ఈ సంస్థకు మద్దతుగా సాగుతూ వస్తున్న వీడియో ప్రచారాలు, వాటికి లైక్‌లు కొట్టే వారిని టార్గెట్ చేస్తూ తరచూ ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఇప్పటికే తంజావూరు, తూత్తుకుడి, తిరుచ్చి,మైలాడుతురై జిల్లాలో విస్తృతంగా సోదాలు జరిగాయి.

# టీటీడీలో ప్రక్షాళన ప్రారంభించాం...

తిరుమల,(బ్యూరో చీఫ్- విశ్వ విజేత): శ్రీవారి ప్రసాదం నాణ్యత విషయంలో రాజీపడబోమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గతంలో ప్రసాదం బాగోలేదని చాలాసార్లు భక్తులు ఆందోళన చేస్తే నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం పూర్తి ప్రక్షాళన చేపట్టామని...భక్తుల అభిప్రాయాన్ని తీసుకుంటామన్నారు. తిరుమలలో రూ.13.40 కోట్లతో నిర్మించిన వకుళామాత వంటశాలను శనివారం సీఎం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... "వకుళా మాత కేంద్రీయ వంటశాలను ప్రారంభించడం ఆనందంగా ఉంది. 1.25 లక్షల మందికి అన్నప్రసాదాన్ని ఈ వంటశాల ద్వారా అందించవచ్చు. 18 వేల మందికి అరగంటలో ఒక రకం వంటకాన్ని ఈ కిచెన్ ద్వారా అందించవచ్చు. వెంగమాంబ, అక్షయ, వకుళమాత వంటశాలలతో 3 లక్షల మందికి అన్నప్రసాదం అందించవచ్చు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలందించేలా ఆధునిక కిచెన్ లు ఏర్పాటు చేశాం. శ్రీవారి ప్రసాదాల నాణ్యతలో రాజీపడం. ముడిసరుకుల నుండి ప్రసాదం బయటకు వచ్చేవరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రపంచంలో ఎవరూ ఎక్కడా తయారు చేయలేకపోయారు. దీనికి పేటెంట్ కూడా ఉంది. పవిత్రమైన శ్రీవారి లడ్డు, జిలేబీ, మైసూర్ పాక్, వడకు ప్రత్యేకత ఉంది.' అని అన్నారు.

**భక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా సేవలు:**

'టీటీడీలో ప్రక్షాళన ప్రారంభించాం...రాబోయే రోజుల్లో భక్తుల నుండి అభిప్రాయం తీసుకుంటాం. గ్రీనరీ ప్రస్తుతం 72 శాతం ఉంది...దీన్ని 90 శాతానికి తీసుకెళ్లే అవకాశం ఉంది. బయో డైవర్సిటీకి చర్యలు తీసుకోవడంతో పాటు ప్రశాంత వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. భక్తులకు దివ్య క్షేత్రంగా తిరుమల ఎప్పుడూ ఉంటుంది. భక్తల మనోభావాలకు, సాంప్రదాయాలకు అనుగుణంగా తిరుమలలో ప్రసాదం ఉంటుంది. శ్రీవారి సేవకులకు కూడా కెపాసిటీ బిల్డింగ్ చేస్తాం. తిరుమలలో మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తాం.

# బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చిన సిఎంఆర్ఎఫ్

### బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మహేష్



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి/ కొమురవెల్లి: అక్టోబర్ 05: సిఎంఆర్ఎఫ్ బాధిత నిరుపేదలకు వరంగా మారిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మహేష్ అన్నారు. కొమురవెల్లి మండలం లెనిన్ నగర్ గ్రామానికి చెందిన ములుగు నర్సింహులు మంజూర్కైన రూ. 7500/- వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ నాయకులు ఏర్పుల మహేష్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా ఉండి ఆర్థిక సాయం వచ్చేలా కృషి చేసిన మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెనిన్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చేందర్, దాసరి నర్సింహులు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోవాలి.

### జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పివి శ్రవణ్ కుమార్.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, (అక్టోబర్ 5):నాగర్ కర్నూల్ జిల్లాలోని షెడ్యూల్ కులానికి చెందిన విద్యార్థులు 2024 %-%25 విద్యాసంవత్సరానికి ప్రభుత్వం చెల్లించే ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పి.వీ శ్రవణ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ మూడు దశల్లో ఉంటుందని, డెమో అథెంటికేషన్, బయోమెట్రిక్ అథెంటికేషన్, రిజి స్ట్రేషన్ దశలు ఉంటాయన్నారు. మొదటి దశలో ఈ పాస్ వెబ్సైట్లో నూతన/రిన్యూవల్ రిజిస్ట్రేషన్లో భాగంగా ఆధార్కార్డు నంబర్ సమర్పించి, ఎస్ఎస్సీ వివరాలతో సరి చేసుకోవాలన్నారు. రెండో దశలో బయోమెట్రిక్ అథెంటికేషన్ చేయాలని, ఒక వేళ వివరాలు సరిపోకపోతే విద్యార్థి ఉన్న రికార్డు ఆధారంగా మీసేవా కేంద్రాల్లో అప్డేట్ చేయాలన్నారు.

మూడో దశలో గతంలో మాదిరిగా వేతనాల వివరాలను పూర్తిగా నింపి, దరఖాస్తులుసమర్పించాలన్నారు.పూర్తి వివరాలకు జిల్లా కలెక్టరేట్లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు. ఈ-పాస్ వెబ్సైట్లో దరఖాస్తు ఇలా చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ విద్యార్థుల కోసం ఈ-పాస్ వెబ్సైట్లో దరఖాస్తును అందుబాటులోకి తీసుకొచ్చింది. 2024-25లో కొత్తగా చేరిన, అప్పటికే విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు దరఖాస్తు చేయాలి.మొదటి దశలో డెమోగ్రాఫిక్ మ్యాచింగ్, రెండోదశలో బయోమెట్రిక్ ఆథెంటిఫికేషన్ ఉంటుంది. మూడో దశలో దరఖాస్తు పూర్తి చేయాలి.డే స్కాలర్?, కాలేజీ అనుబంధ హాస్టళ్ల విద్యార్థులు సైతం ఇదే తరహాలో పూర్తి చేయాలి.డెమోగ్రాఫిక్ ఆథెంటిఫికేషన్ కోసం విద్యార్థి ఆధార్లోని పేరు, పదో తరగతి ధ్రువీకరణ పత్రంలో పేరు సరిపోలాలి. టెన్త్? క్లాస్? హాల్టికెట్ నంబర్?, పుట్టినతేదీ, ఉత్తీర్ణత సాధించిన ఏడాది, రెగ్యులర్/ప్రైవేటు వివరాలు నమోదు చేయాలి.విద్యార్థి పేరు, తండ్రి పేరు, పుట్టిన తేదీ కనిపిస్తాయి. స్టూడెంట్? జెండర్, కులం, ఉపకులం, ఆధార్ నంబర్?, మొబైల్ నంబరు, చదువుతున్న యూనివర్సిటీ/బోర్డు, కళాశాల పేరు, ఊరు నమోదు చేసి సబ్మిట్? చేయాలి.

అనంతరం డెమో ఆథెంటిఫికేషన్ జరుగుతుంది.

పదో తరగతి మెమో, ఆధార్లోని వివరాలు సమానంగా ఉంటే విజయవంతమైనట్లు ఫోన్?కు మెసేజ్? వస్తుంది. డెమోగ్రాఫిక్ ధ్రువీకరణ ఫెయిలైతే దాని ప్రకారం ఆధార్లో మార్పులు చేసి ధ్రువీకరించుకున్నాక దరఖాస్తు నంబరు వస్తుంది.

తర్వాత రెండో దశకు ఆ వివరాలతో మీ సేవ కేంద్రానికి వెళ్లి బయోమెట్రిక్ ఆథెంటిఫికేషన్ ఇవ్వాలి. అప్పుడే రెండోదశ దరఖాస్తు పూర్తవుతుంది.

బయోమెట్రిక్ పూర్తయిన తరువాత విద్యార్థి వివరాలు నమోదు చేస్తేనే దరఖాస్తు పూర్తవుతుంది. దీన్ని పరిశీలన కోసం కళాశాలలో ఇవ్వాలని నాగర్ కర్నూల్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి పి.వీ శ్రవణ్ కుమార్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.

# శాస్త్రవేత్త డా. శేఖర్ ఆధ్వర్యంలో యాసంగి జొన్నపైన రైతులకు అవగాహన సదస్సు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (అక్టోబర్ 05)యాసంగి లో ఆరుతడిగా పండించే పంటలలో తెల్ల జొన్న చాలా లాభదాయకం అని రొట్టె తయారీ చాలా డిమాండ్ ఉండే పంట. దీనిపై రైతుల్లో నూతన యాజమాన్యం పయిన దౌలతాబాద్ మండలంలోని బిచ్చాల గ్రామం లో తాండూరు వ్యవసాయ పరిశోధన స్థానం సేద్య విభాగం శాస్త్రవేత్త డా. శేఖర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు మరియు రైతులతో చర్చా కార్యక్రమం నిర్వహించారు. తెల్ల జొన్న నూతన రకమైన తాండూరు జొన్న 55 రకం మలదండి రకం తో పోల్చితే ధీటుగా బెట్ట పరిస్థితులు తట్టుకొని కాండం కుళ్లు తట్టుకొనే రకం అని అధిక గింజ, చొప్ప ఇస్తుందని తెలిపారు. ఇందులో ఎంపికైన రైతులతో క్షేత్ర ప్రదర్శన నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఇతర రైతులకు కొత్త రకం జొన్న విత్తనం తాండూరు పరిశోధన స్థానం లో కిలో 90 రూపాయల చొప్పున అందుబాటులో ఉంది అని తెలిపారు. తదనంతరం రైతులకు కంది, ప్రత్తి లో ఎదురైన సమస్యలకు సమగ్ర నివారణ చర్యలను శాస్త్రవేత్త శేఖర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహణ సారద్యులు బుగ్గప్ప, అనిల్, సంజీవ్, ప్రకాష్, సిబ్బంది, అభ్యుదయ జొన్న సాగుదారులు, గ్రామ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.పూర్తి సమాచారం కోసం ఈ నెంబర్ కి ఫోన్ చేయగలరని తెలిపారు- 9032128124

# నిజామాబాద్ ప్రవాసీకి యూఏఈ ఐకాన్ అవార్డు



తెలంగాణ కెరటం భీంగల్ ప్రతినిధి అక్టోబర్ 05: దుబాయి లోని వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో విజయవంతంగాఎదుగుతున్న భారతీయులకు ప్రతి సంవత్సరం ప్రధానం చేసే ఐకాన్ అవార్డుల్లో ఈసారి నిజామాబాద్ జిల్లాకు చెందిన రాచకొండ శ్రీనివాస్ గౌడ్ పురస్కారం దక్కింది. దుబాయి లోని ఒక సంస్థ, ఇండియా టుడే గ్రూప్ సంయుక్తంగా నిర్వహించిన ఓ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియా టుడే ప్రతినిధులు, భారతీయ వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం గడ్కోలు గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్.. బ్యాంకింగ్ రంగంలో అంచెలంచెలుగా ఎదిగి స్విట్జర్లాండ్ లోని ఓ ప్రపంచ ప్రఖ్యాత బ్యాంకింగ్ సంస్థలో పెట్టుబడుల సలహాదారు స్థాయికి చేరారు. ఆ తర్వాత ఆయన సొంతంగా పెట్టుబడుల సలహాలతోపాటు బ్యాంకులకు సాంకేతిక సేవలందించే మెంసా అనే సంస్థను దుబాయిలో నెల కొల్పారు. ఈ సంస్థ దుబాయితోపాటు ప్రపంచంలోని అనేక దేశాల్లోని బ్యాంకులకు సాంకేతిక సేవలందిస్తోంది. దుబాయిలోని తెలుగు సామాజిక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనే శ్రీనివాస్ గౌడ్ అవార్డు అందుకున్న సందర్భంగా ఆయనను పలువురు తెలుగు ప్రముఖులు వారి కుటుంబ సభ్యులు రాచకొండ శంకర్ గౌడ్ అభినందించారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు, కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి కార్యక్రమం

### పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



తెలంగాణ కెరటం అచ్చంపేట (అక్టోబర్ 5): అచ్చంపేట పట్టణంలో టీఎన్జీవో భవనంలో శనివారం దివంగత నేత వెంకటస్వామి (కాకా) జయంతి కార్యక్రమం అచ్చంపేట డివిజన్ మాల మహానాడు ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకాకా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడు తూకాకా జయంతి %డ%వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడిగా, సింగరేణి బాంధవుడిగా, కార్మిక పక్షపాతిగా వెంకటస్వామి ఎనలేని సేవలు అందించారని స్మరించుకున్నారు.

ఎంతోమంది బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసినటువంటి మహానేత గడ్డం వెంకటస్వామి హైదరాబాద్ పట్టణంలో ఎంతో మంది నిరుపేదలకు కూడు, గూడు ఆధారం లేని పేద ప్రజలందరికీ ఆ రోజుల్లోనే గుడిసెలు వేయించి వారికి నివాసం ఏర్పరచడం ఏర్పాటు చేసినటువంటి మహానేత ఆయనకు గుడిసెల వెంకటస్వామిగా ఈరోజు వరకు కూడా పేద ప్రజలు కాక అని పిలుచుకుంటారని అని అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే.



తెలంగాణ కెరటం అచ్చంపేట(అక్టోబర్ 5):అచ్చంపేట పట్టణంలోని ఉట్ల కోనేరులో గల శివాలయం, హనుమాన్ ఆలయం వద్ద జరుగుతున్న ఆలయ అభివృద్ధి పనులను శనివారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ వుట్ల కోనేరులో ఉన్న ఆంజనేయస్వామి శివాలయాన్ని పునర్నిర్మాణం చేస్తున్నామని అన్నారు. నాణ్యమైన నిర్మాణం చేయాలని కాంట్రాక్టర్కు సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, తదితరులు ఉన్నారు.

# క్రీడలతో శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది.

### ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



తెలంగాణ కెరటం అచ్చంపేట, (అక్టోబర్ 5): క్రీడలతో శారీరక మానసిక ఆరోగ్యం మెరుగు పడు తుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇండోర్ బాల్ బ్యాట్మెంటన్ పోటీలను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడటం అలవర్చుకోవాలని క్రీడలతో శారీరక దారుణ్యంతో పాటు మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఆరోగ్యవంతంగా జీవించవచ్చునని అన్నారు.

# ఆర్యవైశ్య డివిజన్ చైర్మన్ కు సన్మానం



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి బిబిపేట్ అక్టోబర్ 5: డివిజన్ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు గా నూతనంగా ఎన్నికైన భాశెట్టి నాగేశ్వర్ ను శనివారం రోజున జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ మండల రైతుబంధు సమితి అధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు చందుపట్ల విట్టల్, చంద్ర గౌడ్, రాజేంద్ర ప్రసాద్ అరుణ్ శర్మ, శ్రీనివాస్, మాజీ డైరెక్టర్ ప్రసాద్, చంటి గౌడ్ శ్రీనివాస్ గౌడ్ లు మర్యాద పూర్వ కంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధి రోహించాలని వారు ఆకాంక్షించారు.

# ప్రతీ క్రీడాకారుడు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5:క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ము ఖ్యమంత్రి కప్ 2024 టార్చ్ రిలే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదని, ప్రతీ క్రీడాకారుడు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సిరిసిల్ల ఒ.ఆర్.ఆర్. రోడ్డులో శనివా రం రోజున జిల్లాకు చేరుకున్న సి. ఎం. కప్ కు స్వాగతం పలికారు, జెండా ఊపి రన్ ను ప్రార ంభి చారు. క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహిం చేందుకు, గ్రామ స్థాయికి క్రీడలను తీసుకువెళ్ళ డానికి రాష్ట్ర వ్యాప్తంగా సి. ఎం. కప్ ను గ్రామం, మండలం, జిల్లాల్లో వివిధ విభాగాల్లో ప్రతిష్టాత్మక ంగా నిర్వహించడం జరుగుచున్నది. జిల్లాలో 48 కి.మీ. సాగుతుందని, ఓ.ఆర్.ఆర్. సిరిసిల్ల రోడ్ నుండి కామారెడ్డి బస్ స్టాండ్ వరకు 10 కి.మీ. రన్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో దాదాపు 100 మంది క్రీడాకారులు, ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్.క్యాడేట్ లు పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, డి.ఎస్.పి. రాజేశ్వర్ రావు, జిల్లా యువజన సంక్షేమ అధికారి జగన్నాథన్, మున్సిపల్ కమిషనర్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి.

**జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.**

**జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్.**



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 5:మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి గారి ఆదేశానుసారం జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్ గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్ మాట్లాడుతూ సమకాలీన రాజకీయాల్లో విశిష్టమైన రాజకీయ శైలిని అవలంబించిన మహానేత గడ్డం వెంకటస్వామి దళితులంటేనే వివక్షకు గురౌతున్న పరిస్థితులు,తిండి,గుడ్డ,గూడు ఉంటే చాలు అనుకునే దళిత సమాజం నుంచి భారత రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడని బడుగుల అస్తిత్వం కోసం తన జీవితాంతం శ్రమించి శ్రామికులు, పేదలకు గూడు కల్పించేందుకు గుడిసెలు వేయించి తన ఇంటిపేరే గుడిసెల వెంకటస్వామి అనుకునేలా సేవించిన గొప్ప నాయకుడు కాకా గారు అని అన్నారు. పేదలకు



పక్కా ఇండ్లు కట్టించడంలో దేశంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అగ్రగామి కావడానికి ఆయనే కారణం అని చెప్పడంలో సందేహం లేదు. ప్రజాప్రతినిధిగా, మంత్రిగా కేంద్ర ప్రభుత్వంలో కూడా బడుగుల కోసం ఎన్నో పథకాల రూపకల్పనకు తన ఆలోచనలతో భాగస్వామ్యం ఉన్న నాయకుడు. దళితులు విద్య ఉంటేనే తమ జీవితాలను బాగు చేసుకోగలరని విద్యా సంస్థను ఏర్పాటు చేసి లక్షలాది మందికి విద్యను అందించిన నాయకుడు.

కార్మికశాఖను పటిష్టం చేయడమే కాకుండా అభాగ్యులను ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించిన ఉదారుడు గడ్డం వెంకటస్వామి కాక గారు అని ఆయన సేవలను కొనియాడినారు. గడ్డం వెంకటస్వామి కాక గారు కి నివాళులు అర్పించిన వారిలో డీసీఆర్బీ మధు సుధానగౌడ్,మినిస్టీరియల్ సిబ్బంది సూపరింటెండెట్ మణి వలియా నాయక్, అనురాధ,సలీంగారు,సాగర్ ,సిసి శ్రీనివాస్ రెడ్డి,ఎఆర్ ఎస్.ఐ నరేష్ మహిపాల్ తో పాటు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


## పేద ప్రజలకు,బడుగుబలహీన వర్గాలకు తన సేవలను అందించిన వ్యక్తి గడ్డం వెంకటస్వామి. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

**ఘనంగా గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు.**



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 5: శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆదేశానుసారం మాజీ కేంద్ర మంత్రి, పార్లమెంట్ సభ్యులు గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలనుజిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా అనేక హోదాలలో పనిచేస్తూ పేద ప్రజలకు, బడుగుబలహీన వర్గాలకు తన సేవలను అందించారని. ముఖ్యంగా పేదలకు ఇళ్ళ స్థలాల కోసం ప్రభుత్వ భూములు ఇప్పించడానికి కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి వై.దామోదర్ రెడ్డి, బి సి సంక్షేమ అధికారి నాగరాజు, టీఎన్జీవో ల జిల్లా అధ్యక్షుడు నరేందర్, కార్యాలయ సిబ్బంది పాల్గొనారు.

## చంద్ర గంట మాతగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు.



తెలంగాణ కెరటం అచ్చంపేట, (అక్టోబర్ 5):దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం అచ్చంపేట మండల పరిధిలోని శ్రీ ఉమా మహేశ్వర పుణ్యక్షేత్రంలో చంద్ర గంట అలంకారంలో అర్చకులు అమ్మవారిని అలంకరించారు. అలా అని వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రాష్ట్ర స్థాయి అండర్-14 క్రికెట్ జట్టుకు ఎంపికైన బెజ్జంకి విద్యార్థి



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి అక్టోబర్ 05 : రాష్ట్ర స్థాయి అండర్-14 క్రికెట్ జట్టుకు బెజ్జంకి మండల కేంద్రా నికిచెందిన చేపూరి గోపి కుమారుడు చేపూరి సాత్విక్ శర్మ గీతా ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపిక అయినట్లు ఉమ్మడి మెదక్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉమ్మడి మెదక్ జిల్లా నుండి సిద్దిపేటలో 100 మంది అండర్ 14 విద్యా ర్థులకు క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగిందని, అందులో బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో 16 మందిని ఎంపిక చేశామని, అందులో బెజ్జంకి లోని గీత ఉన్నత పాఠశాల విద్యార్థి అయిన సాత్విక్ శర్మ ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైన వీరు ఆదివారం నుండి నాలుగు రోజుల పాటు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరుగు రాష్ట్ర స్థాయి జట్టులో పాల్గొంటారని అన్నారు. రాష్ట్ర స్థాయి జట్టుకు బెజ్జంకి విద్యార్థి ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం, పలువురు యువకులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ సాత్విక్ శర్మ ను అభినందించారు.

## వ్యవసాయ మార్కెట్లో ట్రేడర్స్ తో సమావేశ నిర్వహించిన ఎమ్మెల్యే.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టో బర్ 5):నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతనంగా ఎన్నికైన చైర్మన్ మరియు వైస్ చైర్మన్ లతో మరియు మార్కెట్ దుకాణ యజమానులతో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కు వచ్చే రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని, రైట్ రైతుల వద్ద నుంచి మార్కెట్కు తెచ్చిన అనంతరం వర్షానికి తడిచిన దాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని ట్రేడర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రజిత మల్లేష్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు మరియు వ్యవసాయ మార్కెట్ ట్రేడర్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు.

**హిందూ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం.**



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 5:రామాయంపేట పట్టణంలోదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతు న్నాయి.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దేవి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. పట్టణం లోనూ ,మండల పరిధిలో దాదాపు అన్ని గ్రామాల్లో ను యువజన సంఘాల నాయకులు, కొన్ని స్వచ్ఛంద సంస్థ ల ప్రతిని ధుల ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రతిష్టించి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు.అలాగే పట్టణంలో కొంతమంది యువకులు కలిసి హిందూ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రతిష్టించి ప్రతిరోజు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే తుల్జా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు అమ్మవారిని కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.. హిందూ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కూడా అన్నదానం నిర్వహించారు.శుక్రవారం నాడు అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది. కూరగాయలతో అమ్మవారిని అలంకరించడం విశేష%శీ.

## నీరజ హెల్పింగ్ హేండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో విజయవాడ వరదబాదితులకు 200 కుటుంబాలకు పైగా చీరలు దుప్పట్లు పంపిణి



తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో అక్టోబర్ 5:నీరజ హెల్పింగ్ హేండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో విజయవాడ వరద బాదితులకు 200 కుటుంబాలకు పైగా చీరలు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్, శ్రీమణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ ఎస్. కె. రత్నం మాట్లాడుతూ (మానవసేవే మాధవసేవ) గా భావించి బాధితులకు సహకారం అందించాలని విశాఖపట్నం నుండి విజయవాడకు వచ్చామని ప్రకృతి వలయంలో ఇంతమంది భాదితులుగా ఉండడం చాలా బాధాకరమని, వీరిలో కొంతమందికైనా సహాయం చేయాలని వచ్చినందుకు సంతోషంగా ఉందని, వీరి ఇబ్బందులు వింటే బాధాకరంగా ఉందని అన్నారు. వై. ఎస్. ఆర్ కాలనీకి వెళ్లి చీరలు, దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా తమకు సహాయకులుగా ఉండి విజయవాడలో బాధితులను గుర్తించి తెలియజేసినందుకు,

ఆతిద్యం అందించినందుకు సేమ్సన్ (వింజుమూరి వెంకట్ ), రత్నకుమార్, సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈయొక్క కార్యక్రమానికి సహకరించిన శ్రీమణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ పిల్లలకు, వారి తల్లిదండ్రులకు, టీచర్స్, కు మీడియా మిత్రురాలు మహాలక్ష్మికి ధన్యవాదములు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఉమామహేశ్వరరావు, దీప, సత్యం, దేవరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వీరందరికి నీరజ హెల్పింగ్ హేండ్స్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, ఔన్నత్యాన్ని చాటిన పండుగ బతుకమ్మ

**ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.దేవస్వామి**



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి అక్టోబర్ 05 :
పండుగలు విద్యార్థులలో సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన, గౌరవంను పెంపొందిస్తాయని, తెలంగాణ రాష్ట్ర సంస్కృతిని, ఔన్నత్యాన్ని చాటిన పండుగ బతుకమ్మ అని, బతుకమ్మ పండుగకు ప్రకృతితో విడదీయరాని అనుబంధం ఉందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.దేవస్వామి అన్నారు. బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజున "బతుకమ్మ సంబరాలు" నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తంగేడు పూలు, గునుగు పూలు, బంతిపూలు, వివిధ రకరకాల పూలతో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ, చుట్టూ ఆడుతూ, ఘనంగా వేడుక నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ.దేవస్వామి, అధ్యాపకులు సదానందం, సుమన్ రాజా కళ్యాణ్, రాజా రమణారావు, వెంకట నాగేశ్వర్, ప్రవీణ్ రెడ్డి, చంద్రశేఖర్, ఎన్.శివకుమార్, సలారుద్దీన్, సరిత, రమేష్, విజేత, యాదగిరి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి.




తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 5:మెదక్ జిల్లా రామాయంపేట లోని బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ హిమ జ్యోతి మాట్లాడుతూ మన సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతరం పైన ఉందని చెప్పారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి బాలా గౌడ్ మాట్లాడుతూ బతుకమ్మ అంటే బ్రతుకు నిచ్చే పండగ అని కుటుంబ వ్యవస్థలో తల్లి బిడ్డకు ఉన్న అనుబంధాన్ని తెలిపేటటువంటి విధంగా పెద్ద బతుకమ్మకు తోడుగా ఇంకో చిన్న బతుకమ్మ ఉంటుంది అని అమ్మతనాన్ని ప్రకటించే విధంగా బతుకమ్మ పండుగ జరుపుకుంటారు. ఈ పండగలో వాడేటటువంటి గుమ్మడి పువ్వు స్థిరత్వానికి సంకేతమని, ప్రకృతి నుంచి మనకు లభించిన పువ్వులు ఆకులను ఒక దగ్గర చేర్చి అమ్మవారుగా పూజించి ప్రకృతి ప్రసాదించినటువంటి నీటిలో నిమజ్జనం చేసేటటువంటి ప్రకృతి పండుగను బతుకమ్మగా వర్ణించి చెప్పారు. నేటి యువత మన తెలంగాణ సంప్రదాయాన్ని, ఆచారాలను మరువద్దని మన వారసత్వాన్ని మనం కాపాడుకోవాలని వీరు చెప్పారు.

తెలంగాణ కెరటం
TELANGANA KERATAM



# కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5: అధికారికంగా శనివారం రోజున కలెక్టరేట్ లో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వెంకటస్వామి చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారని, దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారనీ అన్నారు. జయంతి వేడుకలో జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి సురేందర్, జిల్లా ప్రణాళిక అధికారి రాజారాం, యువజన సంక్షేమ అధికారి జగన్నాథ్, జిల్లా సంక్షేమ అధికారి బావయ్యా, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్. భీమ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖతర్ లో మాజీ మంత్రి రత్నాకర్ రావు జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 05 : కాంగ్రెస్ ధ్రువతార, మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు 97,వ జయంతి వేడుకలు శనివారం ఖతర్ లో ఘనంగా నిర్వహించారు. గల్ఫ్ దేశం ఖతర్ లో కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన జువ్వాడి అభిమాని ముహమ్మద్ నసీర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో దివంగత నేత కాంగ్రెస్ ధ్రువతార, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు, అభివృద్ధి ప్రధాత స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు 97,వ జయంతి సందర్భంగా వెటర్నరీ యూనివర్శిటీ ముందు జువ్వాడి రత్నాకర్ రావు స్మారక విగ్రహము ఏర్పాటు చేసి, ఆవిష్కరణ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జువ్వాడి రత్నాకర్ రావు సర్పంచ్ పదవి స్థాయి నుంచి మంత్రి పదవి స్థాయి వరకు బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం చివరి క్షణం వరకు అలుపెరగని కృషి చేయడం జరిగిందని, జువ్వాడి ఆశయాల సాధన కోసం కృషి చేస్తున్న జువ్వాడి సోదరుల నాయకత్వం బలపరుస్తున్నామని అన్నారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన పరిశ్రమలు, ఐటి, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పార్లమెంటు సభ్యులైన గడ్డం వంశీ, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ లకు,శాసన మండలి సభ్యులకు, శాసనసభ సభ్యులకు, ప్రజాప్రతినిధులకు ముఖ్యంగా జువ్వాడి అభిమానులకు, ప్రజలకు, కాంగ్రెస్ కుటుంబానికి ముహమ్మద్ నసీర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కున్నపల్లి, ఆసీఫ్ ఖాన్, మణికంఠ రెడ్డి, ప్రవీణ్, ఖాజా నవాజ్, మలవత్ గోవింద్, రమేష్ జనగం, మనోజ్ బక్కశెట్టిలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**దళిత గిరిజన జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలి**

---

**తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు బలిజ సంతోష్ కుమార్**

---



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 05 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 09 నెలలు గడిచినప్పటికీ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయడం లేదని, వెంటనే జర్నలిస్టులకు ఇల్లు ఇంటి స్థలాలు మంజూరుకు చర్యలు చేపట్టాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు బలిజ సంతోష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు బలిజ సంతోష్ కుమార్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ జర్నలిస్టులకు ఇల్లు గానీ ఇంటి స్థలాలు కానీ ఇవ్వలేదని జర్నలిస్టులను మోసం చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 09 నెలలు గడిచిందని తెలిపారు. అయినప్పటికీ జర్నలిస్టులకు ఇల్లు గానీ ఇంటి స్థలాలు కానీ మంజూరు చేసేందుకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇల్లు ఇంటి స్థలాలు మంజూరు చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇండ్లు ఇంటి స్థలాలు మంజూరు చేయడంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఆయా పత్రికలు టీవీ ఛానల్ లో పనిచేసే దళిత గిరిజన జర్నలిస్టులందరికీ మొదటి ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలలో దళిత గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన కుటుంబం

- డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియను అధికారులు సమర్థవంతంగా నిర్వహణ.
- చురుకుగా సర్వే చేస్తున్న అధికారులను అభినందించిన ప్రత్యేక అధికారి.
- సర్వే వేగవంతంగా జరిగేందుకు నోడల్, సమన్వయ అధికారులని, వివిధ శాఖల అధికారులతో టీం లను నియామకం.
- సీఎంఓ ఆఫీస్ ప్రత్యేక అధికారి సర్వే సంగీత సత్యనారాయణకు పుష్పగుచ్చని ఇచ్చి స్వాగతం పలికిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు.
- మెదక్ పట్టణం మున్సిపాలిటీ 20వ వార్డులో డిజిటల్ ఫ్యామిలీ కార్డ్ సర్వే వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ప్రత్యేక అధికారి.
- డాక్టర్ సర్వే సంగీత సత్యనారాయణ.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 5:జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన కుటుంబ డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియను అధికారులు సమర్థవంతంగా నిర్వరిస్తున్నారన డాక్టర్ సర్వే సంగీత సత్యనారాయణ తెలిపారు.శనివారం మెదక్ పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో 20 వార్డు నందు డిజిటల్ హెల్త్ కార్డు సర్వేను అదనపు



కలెక్టర్ వెంకటేశ్వర్లు, తో కలిసి ప్రత్యేక అధికారి డాక్టర్ సర్వే సంగీత సత్యనారాయణ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ అక్టోబర్ 3 నుంచి 7 వరకు అయిదు రోజుల పాటు జరిగే ఈ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి, ఆయా కుటుంబాల సమగ్ర వివరాలను సేకరించి, సరైన విధంగా నమోదు చేయాలని సూచించగా, అధికారులు సమర్థ వంతంగా బాధ్యతయుతంగా చేస్తున్నారన్నారు.ఈ సర్వే కోసం క్షేత్రస్థాయిలోనోడల్ అధికారులను, సమన్వయ అధికారులను, వివిధ శాఖల అధికారులతో బృందాలను కలెక్టర్ నియమిచామన్నారు.ఈ మేరకుసంబంధించి కుటుంబాల్లో సర్వే తుది దశ కు చేరుకుంటుందనిసర్వే పూర్తయిన తర్వాత ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు సర్వే వివరాలు నమోదు అయ్యాయా లేదా అని ప్రతీ కుటుంబ వివరాలను ఒకటికి.. రెండు సార్లు చెక్ చేసుకోవాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా నమోదు వివరాలు పక్కాగా ఉన్న తర్వాత నే పంపిం చాలని. అధికారులను సంగీత ఆదేశిం చారు.సర్వేను ఎంత బాధ్యత గా వేగవంతం గా చేస్తున్నారో అదే విధంగా ఎంపిక చేసిన ప్రతీ కుటుంబం వివరాలను కూడా అంతే బాధ్యత గా, పక్కాగా చెక్ చేయాలన్నారు. సర్వే కి సహకరిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులకు, ప్రజలకు డాక్టర్ సర్వే సంగీత సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్ ,సర్వే బృంద సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతుల ఆదాయం పెంపు.

**జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్.**

తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 5: మెదక్ జిల్లా రామాయంపేట రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై రామయంపేట వ్యవసాయ డివిజన్ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు వరి మొక్కజొన్న ప్రత్తి పంటలలో స్వల్పకాలికంగా ఆదాయాన్ని పొందుతున్నప్పటికీ దీర్ఘకాలికంగా రైతు ఆదాయం పెరగాలంటే తప్పనిసరిగా ఆయిల్ ఫామ్ సాగుతోనే సాధ్యమని తెలిపారు ముఖ్యంగా వరి మొక్కజొన్న ఇతర ఆరుతడి పంటలకు కోతులు అడవి పందులు వన్య మృగాల బెడద ఎక్కువగా ఉండటంతో పాటుగా నీటిని ఎక్కువగా వినియోగిస్తాయి వీటి అధిగమించడానికి ఆయిల్ పామ్ సాగు ఎంతో ఉపయోగం గా ఉంటుంది. ఆయిల్ పామ్ పంటను కోతులు అడవి పందులు ముట్టవు ఒక ఎకరా వరి పండించడానికి సరిపోవు నీటితో 5 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేయవచ్చని దేశంలోనే ఏ పంటకు లేనటువంటి చట్టబద్ధత ఆయిల్ ఫామ్ పంటకు




కల్పించబడిందని ఈ చట్టం ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన కంపెనీల ద్వారా పండించిన ఆయిల్ ఫామ్ దిగుబడులను సంబంధిత కంపెనీలు నేరుగా రైతు వద్ద కొనుగోలు చేస్తారని ఇతర స్వల్పకాలిక పంటలతో పోలిస్తే ఆయిల్ పాం పంట ద్వారా సంవత్సరానికి రెట్టింపు ఆదాయం పొందవచ్చని జిల్లావ్యాప్తంగా 2000 ఎకరాల్లో సాగు చేయాలని ప్రణాళిక చేయడం జరిగిందని ఇప్పటివరకు 78 మంది రైతులు 336 ఎకరాల్లో సాగు చేపట్టడం జరిగిందని ఈ పంట సాగు కోసం డ్రిప్పు సాగు విధానం కోసం ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందని అదేవిధంగా మొక్కల కొనుగోలుకు నిర్వహణకు కూడా సుమారుగా 26450 ఎకరాకు సబ్సిడీ అందజేస్తుందని ఈ పంట ద్వారా రైతుకు ఖర్చులు పోగా ఎకరాకు సంవత్సరానికి 1,20,000 రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉంది.ఈ పంట మన ప్రాంతంలో కొత్తగా సాగు చేస్తున్నారు కాబట్టి రైతుల యొక్క సందేహాలను నివృత్తి చేయడానికి వ్యవసాయ శాఖ మరియు ఉద్యాన శాఖ కలిసి వివిధ రైతు వేదికల్లో జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు ఆయిల్ పామ్ పంటపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ పంట సాగు చేపట్టాలని తెలిపారు ఈరోజు రామాయంపేట రైతు వేదిక నందు వ్యవసాయ శాఖ అధికారులకు మరియు రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణతో పాటుగా నిజాంపేట్ మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి తో పాటుగా లీవ్ ఫామ్ రిసోర్సెస్ కంపెనీ ప్రతినిధి శ్రీ కృష్ణ మరియు ప్రతినిధులతో పాటుగా రామయంపేట వ్యవసాయ డివిజన్ పరిధిలో గల వివిధ క్లస్టర్లకు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొనడం జరిగింది.

# పండుగ రోజులలో కుటుంబానికి విషాదం మిగిల్చవద్దు

- అధిక స్పీడ్ తో వెళ్తున్న వాహనాలపై 100 కేసులు నమోదులి
- రాజీవ్ రహదారి కరీంనగర్ రోడ్డు ఇబ్రహీం
- నగర్ గ్రామ శివారులో అతివేగంగా వెళుతున్న
- వాహనాలను స్పీడ్ లేజర్ గన్ తో పరిశీలించిన
- సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్‌లి

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి సిద్దిపేట ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వాహనాలు అధిక వేగంతో వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని, ప్రమాదాల నివారణ గురించి పోలీసులు తీసుకుంటున్న చర్యలకు వాహనదారులు సహకరించాలని సూచించారు. రాజీవ్ రహదారి కరీంనగర్ రోడ్ ఇబ్రహీం నగర్ గ్రామ శివారులో స్పీడ్ లేజర్ గన్ ద్వారా వేగంగా వెళుతున్న వాహనాలను పరిశీలించి ఓవర్ స్పీడ్ అధిక వేగం 90 కంటే ఎక్కువ వేగంగా వెళ్లే వాహనాలపై 100 కేసులు నమోదు చేయడం జరిగింది. అతివేగం ఎప్పటికీ ప్రమాదకరమని 80 లో వెళ్లే వాహనానికి 100 స్పీడ్ తో వెళ్లే వాహనానికి పెద్ద తేడా ఉండదని 10 నుంచి 15 నిమిషాలు తేడా మాత్రమే ఉంటుందని ఈ విషయం వాహనదారులు గమదనించి అధిక వేగంగా వాహనాలు నడపవద్దని సూచించారు. అధిక వేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదానికి గురై ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ప్రాణం విలువ తెలుసుకొని వాహనాలు నడపాలని సూచించారు వేగంగా వెళితే మీకు ప్రమాదం, మరియు ఎదురుగా వచ్చే వాహనదారులకు కూడా ప్రమాదం, వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. దసరా బతుకమ్మ పండుగ ఉన్నందున కుటుంబ సభ్యులతో వెళ్లే వాహనదారులు జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. నాలుగు



చక్రాల వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. అధిక వేగంగా వాహనాలు నడిపే వారిపై స్పీడ్ లేజర్ గన్ ద్వారా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రమాదాల నివారణ గురించి మాత్రమే స్పీడ్ లేజర్ గన్ తో కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్పీడ్ లేజర్ గన్ ఆపరేటర్ జగదీశ్వర్ కానిస్టేబుల్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామికి ని వాళులర్పించిన రాసూరి



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి అక్టోబర్ 5 : దివంగత నేత, పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు జి.వెంకటస్వామి (కాకా) 95వ జయంతి సందర్భంగా ఆర్టీఐ ప్రచార కమిటీ చైర్మన్ రాసూరి మల్లికార్జున్ ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ, కాకా గా పేరు గాంచిన జి. వెంక టస్వామి జయంతి, వర్ధంతి కార్యక్ర మాలను అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు పేద ప్రజలు, బడుగు, బలహీన వర్గాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడిగా, సింగరేణి బాంధవుడిగా, కార్మిక పక్షపాతిగా జి.వెంకటస్వామి ఎనలేని సేవలు అందించారని స్మరించుకున్నారు. ఎంతోమంది బడుగు, బలహీన వర్గాల,పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహానేత గడ్డం వెంకటస్వామి హైదరాబాద్ పట్టణంలో ఎంతో మంది పేద, గూడు, ఆధారం లేని నిరుపేదలకు, ఆ రోజుల్లోనే గుడిసెలు వేయించి, నివాసం ఏర్పాటు చేశారని, అందుకే ఆయనను గుడిసెల వెంకటస్వామి, కాకా అని పిలుచుకుంటారని గుర్తు చేశారు.

# శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు.


తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 5): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా పండుగ సందర్భంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు . ఈ సందర్భంగా శనివారం అమ్మవారిని కాశీ అన్నపూర్ణ దేవి రూపంలో ఆల యాల అర్చకులు అలంకరించారు.అన్నపూర్ణ దేవి అనగా సకల జనులందరికీ అన్న ప్రసాదం అందించే దేవత మూర్తి ఈరోజు అమ్మ అన్నపూర్ణ దేవికి 108 ఆహార పదార్థాలతో నవేద్యం సమర్పించారు.అదేవిధంగా ప్రతిరోజు అన్న ప్రసాద కార్యక్రమం సుమారుగా 2500 భక్తులు పాల్గొంటున్నారు.



ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు కొరివి శేఖర్, ప్రధాన కార్యదర్శి బాలరాజు, కోశాధికారి శ్రీనివాసులు, ట్రస్ట్ ఉత్సవ కమిటీ సభ్యులు కటకం భాస్కర్ ,ఆదిపూర్ లక్ష్మీనారాయణ, వాడకట్టు వినోద్, ఓరుగంటి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న -దుబ్బాక సీఐ శ్రీనివాస్ -ఎస్ఐ గంగరాజు





దుబ్బాక:అక్టోబర్05,(తెలంగాణ కెరటం)
సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, నగరేశ్వర స్వామి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో దుబ్బాక సీఐ శ్రీనివాస్, ఎస్సై గంగరాజు పాల్గొన్నారు. ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు చండీ హెూమము, దుర్గా సప్తశతి పారాయణం, సువాసిని పూజ కార్యక్రమాలు కొనసాగుతుంటాయి. శనివారం నాడు దుబ్బాక సర్కిల్ ఇన్ స్పెక్టర్ పి.శ్రీనివాస్, ఎస్సై వి. గంగరాజు ఆలయానికి విచ్చేసి, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముదిగొండ ధరణీనాథ శర్మ, అర్చకులు భరద్వాజ సిఐ, ఎస్ఐ కి స్వాగతం పలికి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆశీస్సులను అందజేశారు. ప్రధానార్చకులు ధరణీనాథ శర్మ ఆలయ విశేషాలను వారికి వివరించారు.

# ఘనంగా మాజీ మంత్రి జువ్వాడి రత్నకర్ రావు జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం అక్టోబర్ 05 దర్మపురి నియ్జెజక వర్గ ప్రధినిది జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంభంపల్లి గ్రామంలో మాజీ ఉమ్మడి ఆంద్రాప్రదేష్ రాష్ట్ర దేవదాయ దర్మాదాయ శాఖా మంత్రి దివంగత నేత జువ్వాడి రత్నకర్ రావు జన్మదిన వేడుకలు జువ్వాడి అబిమానులు పోడేటి రవి,జువ్వాడి అబిమానులా మద్య వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా జువ్వాడి చిత్రపటానికి పూలమాల వేసి నివాలీలు అర్పించారు ఈ సందర్భంగా జువ్వాడి అబిమాని పోడేటి రవి మాట్లాడుతు జువ్వాడి రత్నకర్ రావు దర్మపురి మం డలం తిమ్మపూర్ సర్పంచ్ గా సమితి ప్రెసిడెంట్ గా రాజకియ ప్రస్తానం ప్రారంబించి అప్పటి బుగ్గారం నియ్జెజక వర్గంలో ఇండిపెండెంట్ ఎం ఎల్ ఏ గెల్పోంది సంచెలనం సృష్టించారు తర్వాత కాంగ్రెష్ పార్టి లో చేరి ఎంఎల్ఏ గా అప్పటి ఉమ్మడి ఆంద్రప్రదేష్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేకర్ రెడ్డి మంత్రి వర్గంలో దేవదాయ దర్మదాయ శాఖా మంత్రి గా రాష్ట్రనికి ఎనలేని సేవలు అందించారు నీతికి నిజాయితికి మారు పేరు పేదల పెన్నిది రైతుబాందవుడు మంచిరాజకియ్యాలకు నిలువెత్తునిదర్శనం జువ్వాడి రత్నకర్ రావు ఆయన పేరుచెబుతె లంచాలు అడిగె అదికారులకు జువ్వాడి అంటె హడల్ రాజకియ జీవితంలో ఒక్కమచ్చలేని మంచి మనస్సున్న మహరాజు మన పెద్దలు పూజ్యులు జువ్వాడి రత్నకర్ రావు అని అదెవిదంగా బుగ్గారం నియ్జెజక వర్గంలో అనేక అబివృద్ది సంక్షేమ కార్యక్రమాలు చేసి ప్రజల మన్న నలు పొందారు ముఖ్యంగా దర్మపురి ఆలయ అ బివృద్ది లో గాని ఇలా చాలా ఉన్నాయని మనగ్ర మంలో స్థంభంపల్లిలో మ్మెట్టమ్మెదటి మన ఆలయంకు దూపదీప నైవేద్యం స్కీం మన గ్రామంకు మన దేవాలయంకు మంజూరి ఇచ్చారని అదెవిదా ఆలయంకు కరెంట్ పోల్స్ వైర్ కనేక్షన్ బోర్ వెల్ రోడ్డు రైతులకొరకు ట్రాన్స్ పార్ మర్ మంజూరి ముఖ్యంగా రైతులకొరకు మనగ్రామంలో సబ్ స్టేషన్ , లొత్తునూర్ టూ స్థంభంపల్లి రోడ్డు గ్రామాలలో సిసిరోడ్లు ఇలా ఒక్కటేంటి అన్ని సౌకర్యాలు స్థంబంపల్లి గ్రామంలో కల్పించారని మనగ్రామంలో త్రాగు వాటర్ సమస్య పరిష్కారం ఇలా ఒకటేంటి ప్రతిపనితో ప్రతిఅబివృద్దితో ప్రజల గుండెలలో కొలవై ఉన్నదేవుడు అని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో జువ్వాడి అబిమానులు పోడేటి చిన్నరవి గౌడ్ అల్లం శంకరయ్య గుర్రం రాజిరెడ్డి మేర సూరయ్య చింతల నీలయ్య సంగెపు బాగ్యచందర్ సంగెపు రాజయ్య ఆశ మల్లేష్ బలాష్టి గంగాదర్ చందు కాంపెల్లి లచ్చయ్య పాదం మహేష్ చల్లూరి రమణగౌడ్ చింతల గూనింటి కొమురయ్య చింతల లింగయ్య లంవంగం రాజయ్య పాదం తిరుపతి శ్రీపాద మౌగిలి "లవంగం రామయ్య లవంగం సత్తయ్య బొల్లం భూపతి నర్సయ్య జువ్వాడి అబిమానులు కాంగ్రెష్ పార్టి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు

# పంచాయతీ అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలి.

## పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం విడి గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలి.







తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 5):గ్రామాలలో త్రాగునీరు పారిశుద్ధ్యం విద్యుత్ వంటి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని,విజయదశమి రానున్నవేళ గ్రామాల్లో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని,
ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పంచాయతీ అధికారులను ఆదేశిం చారు శనివా రం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అచ్చంపేట డివిజన్ పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ అధికారులు లతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఈ సందర ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామపంచాయతీ కార్యదర్శుల పనితీరు ఏమాత్రం బాగాలేదని అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అధికారులుబాధ్యతా యుతంగా విధులు నిర్వహిం చాలని,మండల సమగ్ర అభివృద్ధి కోసం అన్ని శాఖల అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించా లని,గ్రామాల్లో కూడా ఎక్కడ కూడా త్రాగునీరు విద్యుత్తు డ్రైనేజీ సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిం చాలని, స్థానికంగా ఇబ్బందులు ఉన్నవేల
సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకువచ్చే తమ ద్వారా సమ స్యల ను పరిష్కరించుకొని ప్రజా సమస్యలు పరిష్కరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచ యతీ శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు ముఖ్యఅథితిగా పాల్గోన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్



తెలంగాణ కెరటం అక్టోబర్ 05 దర్మపురి నియ్జెజక వర్గ ప్రధినిది
మాజీ కేంద్ర మంత్రి క్రీ " శే" గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలకేంద్రం అంబేద్కర్ చౌరస్త వద్ద మండల కాంగ్రెష్ పార్టి అద్యక్షులు తాటిపర్తి శైలెందర్ రెడ్డి ఏఎంసి చైర్మన్ గుండాటి గోపిక జితెందర్ రెడ్డి లా అద్వర్యంలో ఘనంగా నిర్వహించగా ముఖ్యఅథితిగా ప్రభుత్వ విప్ దర్మపురి ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మన్ కుమార్ హాజరై మాజీ కేంద్ర మంత్రి క్రీ " శ్రే" గడ్డం వెంకటస్వామి ( కాకా) చిత్రపటానికి పూల మాల వేసి ఘననివాలీలు అర్పించారు అనంతరం
కాకా వెంకటస్వామి కేంద్ర మంత్రి గాచేసినా అబివృద్దిని గుర్తు చేశారు అంతకుముందు ప్రభుత్వ విప్ దర్మపురి ఎం ఎల్ ఏ అడ్లూరి లక్ష్మన్ కుమార్ మండలం లోని పాషిగామ గ్రామంలో దుర్గ మాత నవరాత్రుల సందర్భంగా దుర్గమాతను దర్శించుకోగా పూజారులు ప్రభుత్వ విప్ చే ప్రత్యక పూజలు జరిపించారు అనంతరం అమ్మవారి ఉత్సవ కమిటి సభ్యులు అర్చకులు అమ్మవారి శ్యాలువాతో సన్మనించి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెష్ పార్టి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు

# అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సహాయం అందించిన యూత్ కాంగ్రెస్ నాయకుడు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 5):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రా బాద్ మండల కేంద్రానికి చెందిన ముద్దమోళ్ళ చెన్నమ్మ, లలితమ్మ గత కొంతకా లంగా అనారోగ్యంతో బాధప డుతున్న విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ నేత నోముల ఆనంద్ గౌడ్ శనివారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారి వైద్య ఖర్చులకు అయ్యే పూర్తి స్థాయి ఖర్చులను తానే భరించనున్నట్లు వారికి తెలియజేస్తూ. బాధితులకు భరోసా కల్పించారు. అనంతరం వారికి నిత్యావసర సరుకులు, 3వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక యూత్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వైద్యాధికారులు సమయపాలన పాటించాలి

## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5: శనివారం రోజున ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో డాక్టర్ల హాజరు రిజిదస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఉదయం గం. 9-45 నీ.ల వరకు కూడా పలువురు వైద్యులు ఆసుపత్రి విధులకు హాజరు కాకపోవడాన్ని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ జనార్ధన్ ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పేదలకు వరం

**మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్**



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి అక్టోబర్ 05,సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం వరదరాజ్ పూర్ గ్రామానికి చెందిన సాధమైన చందన గత ఆరు నెలల క్రితం ఆక్సిడెంట్ అవ్వడం వల్ల,తనకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సీఎం రిలీఫ్ ఫండ్ కింద వచ్చినటువంటి చెక్కును మర్కుక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు.వారితో పాటు వరదరాజ్ పూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాడమైన కృష్ణయ్య,అంతని ప్రభాకర్,సీనియర్ నాయకులైన బ్రహ్మానంద రెడ్డి,రవీందర్ రెడ్డి,గొడుగు బాపురాజు,మాచర్ల సిద్దేశ్వర్,పిట్టల మోహన్,పలుగుల కిషన్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంతని వెంకటేష్,సాధమైన కైలాసం, వట్టిపల్లి భూషణం,బోల ప్రభాకర్,బొల్లారం రవి,అంతర్ నరేష్ ,మీసాల మధు,పొన్నాల శేఖర్,రెడ్డమైన అనిల్,బోళ్ల అశోక్,బోల బాలరాజు,కొండ వెంకటేష్,రెడ్డమైన రాములు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు వికాస్ గౌడ్ ఎంపిక.




తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి అక్టోబర్(5) మద్దూరు గ్రామనికీ చెందిన హ్యాండ్ బాల్ క్రీడాకారుడు వికాస్ గౌడ్ ఎంపిక. ఇటీవల హన్మకొండ జిల్లా కేంద్రములో నిర్వహించిన తెలంగాణా రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినాడు. హైద్రరాబాద్ లోని డిల్లీ పబ్లిక్ స్కూలులో జరుగున్న 3 నుంచి 7 అక్టోబర్.. పోటీల్లో తెలంగాణా రాష్ట్ర జట్టు తరుపున పాల్గొంటున్నాడు.వికాస్ గౌడ్ గతములో కూడా ఉత్తర ప్రదేశ్ లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నాడు.. వికాస్ గౌడ్ ఎంపిక పట్ల సిద్దిపేట జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కందుకూరి ఉపేందర్ గుప్తా, జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దామేర.మల్లేష్, అలాగే సిద్దిపేట జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ బొడిగం శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేకంగా వికాస్ గౌడ్ కి అభినందించారు.. జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ సభ్యులు ఇంతియాజ్, వంశీ రాంఠ్, నర్సిహ్మ్యాములు,బాలరాజు, పిడి దామెర. ప్రేమ్ కుమార్, సినియార్ క్రీడాకారులు శ్రీకాంత్, ప్రభాకర్, గౌరీ, శేఖర్, సిద్దిక్. పలువురు వికాస్ గౌడ్ ని అభినందించారు...

## నవరాత్రులు ముగిసే వరకు జాగ్రత్తలు పాటించాలి.

-చేర్యాల సిఐ ఎల్ శ్రీను.



తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి అక్టోబర్(5). పాత్రికేయ మిత్రులకు తెలియజేయునది ఏమనగా మద్దూరు మండలంలోని మర్మాముల గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని చేర్యాల సీఐ ఎల్ శ్రీను మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ కలిసి వెళ్లినారు.మండప నిర్వహాలకు తగిన దుర్గాదేవి నవరాత్రులు ముగిసే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పలు సూచనలు అందించి శాంతియుత వాతావరణంలో కార్యక్రమాలు జరుపుకోవాలన్నారు.

# పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది

**పల్లెలు మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి**

తెలంగాణ కెరటం భీంగల్ ప్రతినిధి అక్టోబర్ 05 :
నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వాకం ప్రొద్దున నుండి అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు . అధికారులకు సమాచారం అందించిన కూడా వృధా అయినా అధికారులు ఉన్నట్లు లేనట్లా. తాగేందుకు బుక్కెడు నీరు లేని పల్లెలు ఉన్నాయి. కానీ మందు దొరకని పల్లెలు మాత్రం ఒక్కటి లేదు. పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి. గ్రామాలు, తండాల్లో పుట్టగొడుగుల బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధి పాలవుతున్నాయి. భీంగల్ మండల కేంద్రంతో సహా గ్రామాల్లో బహిరంగంగానే బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. అనుమతి పొందిన వైన్ షాపుల నుంచే వందల సంఖ్యలో మద్యం బాటిల్లు బెల్టు దుకాణాలకు తరలిస్తున్నట్లు నిఘావర్గాలు పేర్కొంటున్నాయి. సంబంధిత ఎక్సైజ్ శాఖ అనుసంధానంలో, బెల్టు దుకాణాల నిర్వహణకు ప్రోత్సాహం ఉందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. గ్రామాలు తండాల్లో బెల్ట్ షాపులు కొనసాగుతూ ప్రజలు మత్తులో చిత్తవుతున్నా.. నిరోధించాల్సిన సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఓవైపు గుడుంబా మానేసిన వారికి ప్రభుత్వం స్వయం ఉపాధి మార్గాలతో జీవన ఉపాధి కల్పిస్తుంటే మరోవైపు బెల్ట్ షాపులు పల్లె ప్రజలను మత్తులో ముంచెత్తుతున్నాయి. కానీ ఆబ్కారీ శాఖ అధికారులు మాత్రం కన్నెత్తి కూడా చూడటం లేదు.

మండలంలోని వైన్ షాప్ నిర్వాహకులు బెల్ట్ షాపులకు మందు విక్రయించేందుకే అధిక ప్రయారిటీ ఇస్తున్నారు. కస్టమర్స్ కు నేరుగా అమ్మితే ఎమ్మార్పీ వస్తుంది. అదే బెల్ట్ షాప్ కు అమ్మితే ఎంఆర్పీకీ మించి అమ్మొచ్చనే ఉద్దేశంతో వైన్ షాప్ నిర్వాహకులు ఈ పనికి పాల్పడుతున్నారు. వైన్ షాపులలో మామూలు లిక్కర్ ఉంచి... బెల్ట్ షాపులకు మంచి మందులు సప్లై చేస్తున్నారు. పేరున్న బ్రాండ్లను క్వార్టర్ బాటిల్ పై రూ.20 వరకు ఎక్కువ రేట్లకు బెల్ట్ షాపులకు పంపిస్తున్నారు. మొదట ఎమ్మార్పీ పై రూ.5 అదనంగా అమ్మిన వైన్ షాప్ ల నిర్వాహకులు, ఇప్పుడేమో ఏకంగా క్వార్టర్ బాటిల్ పై రూ.20 అదనంగా బెల్ట్ షాపు నిర్వాహకుల వద్ద తీసుకుంటున్నారు. వాళ్లు మరో రూ.20 చూసుకొని కస్టమర్లకు ఇస్తున్నారు. వైన్ షాపుకు వచ్చిన కస్టమర్లకు మాత్రం అడిగిన బ్రాండ్ లేదని, ఇతర బ్రాండ్లకు చెందిన సీసాలను అంటగడుతున్నారు. దీంతో కొన్నిసార్లు షాపులోని సిబ్బందితో కస్టమర్లు గొడవకు దిగుతున్నా పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి. వైన్ షాపుల యజమానుల నిర్వాహకంతో మండలంలో రోజుకో కొత్త బెల్ట్ షాపు పుట్టుకొస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు.

**పచ్చని సంసారాల్లో చిచ్చు..**

మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. ఊరూరా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. దీంతో పొద్దంతా పనిచేసి సంపాదించిన సొమ్మును మద్యానికి విచ్చేస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహిస్తుండడంతో యువత పెడదారి పడుతున్నారు.

**పేరుకే కిరాణం.. కానీ అమ్మేది మద్యమే !**

అనేకమంది పేరుకే కిరణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిజ్ లో పెట్టుకొని మరి విక్రయిస్తున్నారు. వైన్ షాప్ ల యజమానులు ఆటోల ద్వారా మద్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారు. తమకు కేటాయించిన గ్రామాలకు నిత్యం ఆటోలు అలాగే బైకుల ద్వారా పేరు మోసిన బ్రాండ్లను పంపించి సొమ్ము చేసుకుంటున్నారు. మద్యం మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస






చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతుందనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిర్వాహకుల పై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఆయిల్ ఫామ్ చైర్మన్ జంగ రాఘవరెడ్డిని కలిసిన

-దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

-సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరే కృష్ణ



దుబ్బాక:అక్టోబర్05,(తెలంగాణ కెరటం)
ఆయిల్ ఫామ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డిని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరే కృష్ణ శనివారం రోజున హైదరాబాద్ లోని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో అధిక రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేశారని. నూతన ఆయిల్ ఫామ్ సాగు రైతులకు ప్రోత్సాహం అందించాలని.

వారికి సంబంధిత నిధులు మం జూ రు చేయాలని. నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్ పరిశ్రమల నిర్మాణానికి కోసం నిధుల మంజూరు చేయాలని కోరగా. ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయ కులు గాంధారి నరేందర్ రెడ్డి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ గా సుధాకర్ అరవింద్





ALL INDIA CONGRESS COMMITTEE
SC DEPARTMENT

Rajesh Lilothia
Chairman

24, Akbar Road
New Delhi – 110 0

4th October 2024

Notification

This is to inform you that the following Office Bearer is hereby appointed in SC Department, Telangana Pradesh Congress Committee –

| SC Department, Telangana PCC | | | |
|---|---|---|---|
| Sl. No. | Name | Name of Designation | Mobile No. |
| 1. | Saudagar Aravind | Chairman, Jukkal Assembly Constituency | 8712314207 |

Jai Bheem

Rajesh Lilothia
Chairman, SC Department,
All India Congress Committee

తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి అక్టోబర్ 5.
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ జుక్కల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ గా సుధాకర్ అరవింద్ నియమికం అయ్యారు ఢిల్లీలోని ఏఐసీసీ శనివారం జుక్కల్ నియోజకవర్గం సుధాకర్ అరవింద్ ను నియమించినట్టు ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ రాజేష్ నీలోతియా నియామక పత్రాన్ని సుధాకర్ అరవింద్ కు అందజేశారు. అరవింద్ మాట్లాడుతూ తనకు ఎస్సీ సెల్ చైర్మన్ గా నియమించినందుకు చాలా సంతోషం అన్నారు. నాకు గౌరవించి పదవి ఇచ్చినందుకు నాకర్ధవ్యాన్ని సక్రమంగా నిర్ణయిస్తానని అన్నారు.అంతేకాకుండా జుక్కల్ నియోజకవర్గ మండల సోషల్ మీడియా ఇన్చార్జిలు. కాంగ్రెస్ కార్యకర్తలు.హర్షం వ్యక్తం చేశారు

## జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమర యోధుడు,

-కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5: సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ ఐపీఎస్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి, మలిదశ ఉద్యమాల్లో ఎంతో ముఖ్యపాత్ర
పోషించారని, వివిధ హెూదా లలో ప్రజలకు సరియగు పాలన అందిం చినారని, కార్మికుల హక్కుల కోసం ఆయన కృష చేసినారని అన్నారు.నేటి తరాలకు ఆయన జీవితం స్పూర్తిగా నిలుస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి, ఏఆర్ డిఎస్పి యాకూబ్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి మదన్లాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జార్జ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మరియు డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఒంటెల కాపరి

**సౌదీ ఎడారి నుంచి స్వదేశానికి చేరిన నిర్మల్ జిల్లావాసి**

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 05.: కువైట్ – సౌదీ అరేబియా సరిహద్దుల్లోని ఎడారిలో ఒంటెల కాపరిగా కష్టాలు అనుభవించిన నిర్మల్ జిల్లావాసి రాథోడ్ నాందేవ్ సీఎం ఏ. రేవంత్ రెడ్డి చొరవతో ఇటీవల రియాద్ నుంచి హైదరాబాద్ కు క్షేమంగా చేరుకున్నాడు. మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి, కాంగ్రెస్ ఎన్నారై సెల్ నాయకులు మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు, స్వదేశ్ పరికిపండ్ల, నంగి దేవేందర్ లతో పాటు గల్ఫ్ బాధితుడు రాథోడ్ నాందేవ్ తన కుటుంబ సభ్యులతో శనివారం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నిర్మల్ జిల్లా ముధోల్ మండలం రూవి గ్రామానికి చెందిన రాథోడ్ నాందేవ్ అనే గిరిజనుడు ఇంటిపని వీసాపై కువైట్ వెళ్లాడు. అరబ్బు యజమాని అతన్ని కువైట్ నుంచి అక్రమంగా సౌదీకి తరలించి ఒంటెల కాపరి పని చేయించాడు. యజమాని హింసను తట్టుకోలేకపోతున్నాను, నిత్యం నరకం అనుభవిస్తున్నాను, ఎడారి నుంచి నన్ను రక్షించండి అంటూ రాథోడ్ నాందేవ్ ఆగస్టులో సీఎం రేవంత్ రెడ్డిని వేడుకుంటూ కన్నీరుమున్నీరుగా విలపిస్తూ పంపిన ఒక సెల్ఫీ వీడియో సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ జీఏడీ ఎన్నారై శాఖ అధికారులు, అనిల్ ఈరవత్రి తో కలిసి కువైట్, సౌదీ అరేబియా రెండు దేశాల్లోని ఇండియన్



ఎంబసీలతో, అక్కడి సామాజిక సేవకులతో, ఢిల్లీలోని విదేశాంగ శాఖతో సమన్వయము చేసి నాందేవ్ ను రక్షించి స్వదేశానికి వచ్చేలా చేశారు. సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా) బృందం కృషి అభినందనీయం.

## గల్ఫ్ బాధితుడిని ముఖ్యమంత్రి వద్దకు తీసుకువెళ్లిన సిఎస్ఆర్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 05 : గల్ఫ్ బాధితుడు నాందేవ్ రాథోడ్ సిఎస్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెన్నమనేని శ్రీనివాస్ రావు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా తెలంగాణలోనే కోరుట్ల నియోజకవర్గంలో అత్యధికంగా గల్ఫ్ వలసలు ఉన్నాయని, దానికి గల కారణాలను చెన్నమనేని శ్రీనివాస్ రావు ముఖ్యమంత్రికి వివరించారు. గల్ఫ్ కార్మికుల సమస్యలపై భవిష్యత్ కార్యచరణ గురించి రెవంత్ రెడ్డితో చర్చించారు. దీనికి మఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు చెన్నమనేని శ్రీనివాస్ రావు తెలిపారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 5):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని నల్లమల అడవి ప్రాంతంలో గల మన్ననూరు
గ్రామంలోని అంబేద్కర్ కూడలి వద్ద శనివారం ప్రజాయుద్ధం నౌక గాయకుడు దివంగత నేత గద్దర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గద్దర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు విగ్రహ దాత గద్దర్ దళం మట్టి మేధావి ఫౌండర్ కొల్లూరు సత్తయ్య ,విమలక్క రచయిత కవి కంచ ఐలయ్య, గద్దర్ కూతురు వెన్నెల, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు కళాకారులు ఏపూరి సోమన్న తదితరులు హాజరయ్యారు.

## ఆంజనేయ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన స్వామి వారు




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 05 : కోరుట్ల పట్టణ ఆదర్శ నగర్ లో గల శ్రీఅష్టలక్ష్మీ సహిత శ్రీలక్ష్మి నారాయణ స్వామి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలో భాగంగా శనివారం ఆంజనేయ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు ఇందులో భాగంగా ముందుగా శ్రీ సూక్త లక్ష్మీ హెూమం శ్రీ హెూమం తేజ వృద్ధి కై పండ్ల రసాలతో స్వామివారికి అభిషేకం సముద్రాల శ్రీరామాచార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు అనంతరం సాయంత్రం స్వామివారి రథోత్సవం సందర్భంగా మహిళలు స్వామివారికి మంగళహారులతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అధ్యక్షులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ శరన్నవరాత్రోత్సవాలకు అన్ని బత్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని ఇందులో భాగంగా ముందుగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు శ్రీ సూక్త లక్ష్మీ హెూమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బురుగు రామస్వామి సుభద్ర దంపతులతో పాటు ఆలయ ప్రధాన అర్చకులు ఇందుర్తి మధుసూదనా చారి శ్రీపెరంబుదురి శ్రీనివాస్ సముద్రాల శ్రీరామాచార్యులు, అభిరామాచార్యులు, శ్రీకాంతాచార్యులు, ఎలిశెట్టి భూమారెడ్డి, చౌటుకురి అంజయ్య, ముత్యాల గంగాధర్, వెంకటేశ్వర్ రావు, ఇల్లేందుల వెంకట్రాములు, కోటగిరి మహేశ్, నవీన్ నల్ల గంగాధర్, నర్సయ్య, శ్రీనివాస్, కిరణ్, రమేష్ భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కబ్జా చేసిన ఎన్ కన్వెన్షన్ నిర్మాణం

## నాగార్జునపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి- మాదాపూర్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు







హైదరాబాద్,అక్టోబర్5
అక్కినేని నాగార్జున పై మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. తమ్మిడికుంట చెరువు కబ్జాచేసి ఔకన్వెన్షన్ నిర్మించారని పోలీసులకు ఫిర్యాదు అందింది. మాదాపూర్ పోలీసులకు జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి ఫిర్యాదు చేశారు. నాగార్జునపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని భాస్కరరెడ్డి పోలీసులను కోరారు. లీగల్ ఒపీనియన్‌కు పంపించారు మాదాపూర్ పోలీసులు. నాగార్జునకు చెందిన ఔ కన్వెన్షన్‌ను ఇటీవలే కూల్చివేసిన విషయం తెలిసిందే. చెరువును కబ్జా చేసి ఔ కన్వెన్షన్ నిర్మించారని హైడ్రా దాన్ని కూల్చివేసింది. తు మ్మిడికుంట చెరువులో 3 ఎకరాల 30 గుంటల భూమిని ఆక్రమించి ఔ కన్వెన్షన్ కట్టారని ఎప్పటి నుంచో ఆరోపణలు ఉన్నాయి. కాగా దాని పై హైడ్రాకు మరోసారి ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులు పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. చెరువు ఆక్రమణకు గురైనట్టు నిర్ధారిం చి..కూల్చివేతలకు ఆదేశాలు ఇచ్చారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య.. జంబో జేసీబీలతో కన్వెన్షన్‌ను గంటల వ్యవధిలోనే అధికారులు కూల్చి వేశారు. కాగా దీని పై నాగార్జున స్పందిస్తూ.. ఆ భూమి పట్టా భూమి అని.. ఒక్క అంగుళం ట్యాంక్ ఎ÷-లాన్ కూడా ఆక్రమణకు గురికాలేదన్నారు.. ప్రైవేట్ స్థలంలో నిర్మించిన భవనమిదని.. కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై స్టే కూడా మంజూరు చేసినట్లు నాగార్జున తెలిపారు. తాజాగా ఇప్పుడు మరోసారి నాగ్ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు కసిరెడ్డి భాస్కరరెడ్డి. మరి దీని పై నాగార్జున ఎలా స్పందిస్తారో చూడలి. మరోవైపు మంత్రి కొండా సురేఖ సమంత, అక్కినేని ఫ్యామిలీ పై కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. దాంతో కొండా సురేఖ పై నాగ్ లీగల్ యాక్షన్ కు సిద్ధమయ్యారు.

# ఓపిక నశించింది..

## ఇదే చివరి ఛాన్స్: సుప్రీం కోర్టు



దిల్లీ: రేషన్ కార్డుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వలస కార్మికులకు కార్డుల జారీలో జాప్యం చేస్తున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.రాష్ట్రాల తీరు ఆందోళన కరమని, ఈ విషయంలో తమకు ఇక ఓపిక నశించిందని పేర్కొంది.‘‘ఈ అంశంలో ఎలాంటి ఉదాసీనతకు చోటు లేదని మరోసారి స్పష్టంగా చెబుతున్నాం. ఇక మాకు ఓపిక నశించింది. మా ఉత్తర్వులను పాటించేందుకు మీకు చివరి అవకాశం ఇస్తున్నాం. లేదంటే మీ కార్యదర్శులు కోర్టుకు రావాల్సి ఉంటుంది” అని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరి ంచింది. ఈ వ్యవహారంపై నవంబరు 19లోగా కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.కొవిడ్ సమయంలో వలస కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని.. సర్వోన్నత న్యాయస్థానం 2020లో దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే జాతీయ ఆహార భద్రత చట్టం కింద కోటాతో సంబంధం లేకుండా.. ఈ-శ్రమ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న దాదాపు 8 కోట్ల వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని 2021లో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. అయితే, ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలు మాత్రమే ఈ ప్రక్రియను పూర్తి చేయగా.. మిగతా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు జాప్యం చేస్తున్నాయి. దీంతో సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది.

# మంత్రాల నేపంతో పక్కా ప్లాన్ గా కిరోసిన్ పోసి హత్య

- ఆరుగురు నిందితులను అరెస్ట్.
-హత్యకు సహకరించిన మరింత మందిని త్వరలో అరెస్టు చేస్తాం.
-అరెస్టు చూపించిన రామాయంపేట సిఐ వెంకటరాజ గౌడ్, ఎస్సై బాలరాజు.




తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 5:ఈనెల మూడవ తేదీన మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో మంత్రాలు చేస్తుందని నెపంతో అదే గ్రామానికి చెందిన ధ్యాగల ముత్తవ్వను అతి దారుణంగా కట్టెలతో కొట్టి చంపి, పెట్రోల్ పోసి హత్య చేసిన ఆరుగురిని శనివారం రాత్రి అరెస్టు చూపించారు. అరెస్టు అయిన వారిలో త్యాగాల మురళి, ధ్యాగల రామస్వామి, త్యాగాల శేఖర్, ధ్యాకల రాజలత, బ్యాగుల లక్ష్మి, ధ్యాగల పోచమ్మ, ఈ ఆరుగురిని చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ వెంకట రాజా గౌడ్ మాట్లాడుతూ ద్యాగల ముత్తవ్వ అనే మహిళ అదే గ్రామానికి చెందిన బాణామతి చేయడం వల్ల త్యాగాల పోచమ్మ ఆరోగ్యంగా పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తుందని మూడవ తేదీ నాడు రాత్రి 8:30 గంటల నుండి ఏడుగురు వచ్చి ముత్తవ్వ ఇంటికి వెళ్లి ఆమెను కట్టెలతో తలపై కొట్టగా తల పగిలిందని ఆయన తెలిపారు. తల పగిలి అప్పటికే ఆమె మృత్యువాత పడిందన్నారు. వెంటనే పెట్రోల్ పోసి ముత్తవను తగులో పెట్టినట్లు తెలిపారు. మూఢనమ్మకాలు గ్రామాలలో నమ్మవద్దని ఎవరైనా ఇలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సి ఐ వెంకట రాజా గౌడ్ తో పాటు రామాయంపేట ఎస్సై బాలరాజు ఉన్నారు.

## క్యాన్సర్ బాధిత యువకుడితో చంద్రబాబు భేటీ భరోసా ఇచ్చి ఫోటోలు దిగిన బాబు

తిరుపతి,అక్టోబర్5 క్యాన్సర్‌తో చావుబతుకులతో కొట్టుమిట్టాడుతున్న ఓ యువకుడి చివరి కోరిక తీరిపోయింది. తిరుపతికి చెందిన క్యాన్సర్ బాధితుడు సురేంద్రబాబు (32) సీఎం చంద్రబాబుని కలిసి మాట్లాడాలని తాపత్రయపడ్డాడు. ఆయనతో కలిసి ఫొటో తీసుకుని మురిసిపోవాలను కున్నాడు. ఈ విషయం తెలుసుకున్న చంద్ర బాబు బాధితుడి చివరి కోరిక నెరవేర్చడానికి ముందుకొచ్చారు. సీఎం చంద్రబా బు వ్యక్తిగత సిబ్బంది ద్వారా విషయం తెలుసుకున్న చంద్రబాబు బాధితుడిని పరామర్శించాలని నిర్ణయించారు. తిరుపతిలో నివసిస్తున్న బాధితుడి దగ్గరికి వెళ్లి బాబు కాసేపు ముచ్చటించారు. అనంతరం ఇరువురు కలిసి ఫొటో దిగారు. తన కల నెరవేరడంతో సురేంద్రబాబు ఉబ్బితబ్బిబ్బయ్యారు. బాబు తనను కలవడానికి రావడంపై హర్షం వ్యక్తం చేశాడు. అందుకు సాయపడిన వారికి ధన్యవాదాలు తెలిపాడు. తన జీవిత చరమాంకంలో ఇది మరుపురాని ఘటన అని బాధి తుడు భావోద్వేగానికి లోనయ్యాడు. అభిమాని కోరిక తీర్చిన సీఎం చంద్రబాబుపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే సురేంద్రబాబుకు క్యాన్సర్ మహమ్మారి నాలుగో దశలో ఉందని వైద్యులు తెలిపారు. దీంతో అతడు బతికే అవకాశం లేదని చెప్పారు.

## యూట్యూబర్ హర్షసాయి కేసు మరో మలుపు

హైదరాబాద్,అక్టోబర్5 యూట్యూబర్ హర్షసాయి కేసు మరో మలుపు తిరిగింది. అతడిపై నార్సింగ్ పోలీసులు లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. యూట్యూబర్ హర్షసాయి కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. హర్షసాయిపై గత నెలలో అత్యాచారం కేసు నమోదైంది. తనపై అత్యాచారం చేశాడని, నగ్నచిత్రాలు సేకరించి బ్లాక్‌మెయిల్ చేశాడని ఓ సినీ నటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న హర్షసాయి కోసం పోలీసులు గాలిస్తున్నారు. హర్షసాయిపై గత నెలలో అత్యాచారం కేసు నమోదైన సంగతి తెలిసిందే. తనపై అత్యాచారం చేశాడని, నగ్న వీడియోలు, ఫొటోలు చూపించి బ్లాక్ మెయిల్ చేస్తునన్నాడంటూ ఓ సినీ నటి నార్సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె హర్షసాయి తండ్రి రాధాకృష్ణపైనా ఫిర్యాదు చేసిన విషయం విదితమే.మరోవైపు తనపై అత్యాచారం
కేసు నమోదైన దగ్గర నుంచి చిక్కడు దొరకడు తరహాలో యూట్యూబర్ హర్షసాయి పోలీసులతో దాగుడు మూతలు ఆడుతున్నాడు.

## సంపాదకీయం

### కంపుకొడుతున్న మూసీ రాజకీయాలు !

తెలంగాణలో మూసీ రాజకీయాలు కొనసాగుతున్నాయి. మురికి కంపు కొట్టిస్తున్నాయి. చివరకు జుగుపస కలిగిస్తున్నాయి. పరస్పర విమర్శలు, బజార్ భాష వాడడం గతంలో ఎప్పుడూ లేనంతగా వినిపిస్తోంది. రాజకీయనా యకులు దిగజారి పోయారు. ముఖ్యంగా కొండా సురేఖ వ్యాఖ్యలతో చిత్రపరిశ్రమ ఎన్నడూ లేనంతంగా ఆక్రందన చెందింది. అలాగే కెటిఆర్‌పై సురేఖ చేసిన వ్యాఖ్యలు, సోషల్ మీడియా పోస్టులు గమనిస్తే రాజకీయాలు ఎంతగా దిగజారి పోయాయో అర్థం చేసుకోవచ్చు. ఇకపోతే మూసీ అభివృద్ది పేరుతో ప్రభుత్వం చేపట్టిన పనులు విపక్షా లకు అస్త్రంగా మారింది. మూస ఈప్రాజెక్టును విపక్ష బిజెపి, బిఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రభుత్వం కూడా మిగతా ప్రాధాన్యాలను వదిలేసి కేవలం మూసీ, హైడ్రాలనే ప్రధానంగా ఎంచుకున్నది. నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడం, ధరలపై చర్యలు తీసుకోవడం, మంచినీటి సమస్యను తీర్చం వంటి అనేకానేక సమస్యలు వేధిస్తున్నా పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ మంత్రులు కూడా తలాతోక లేకుండా మాట్లాడేస్తున్నారు. మూసీ సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన ప్రాజెక్టుపై ప్రజా వ్యతిరేకత పెరుగుతోంది. బాధితులకు అండగా బిఆర్ఎస్, బిజెపి నేతలు నిలిచారు. వారికి మద్దతుగా పోరాడుతున్నారు. బాధితులు కూడా మూసీని వదిలి వచ్చేందుకు ఇష్టపడడం లేదు. దాదాపు రెండున్నర దశాబ్దాలుగా మూసీ ఆక్రమణలకు గురవుతూనే ఉంది. ఈ ప్రాజెక్టును చేపట్టడం ఆహ్వానించదగ్గ పరిణమామే. కానీ ప్రజలకు ఆమోదయోగ్యంగా ప్రణాళిక ఉండాలి. ఈ క్రమంలో అధికార, విపక్షాల మధ్య మాటలతూటాలు పేలుతున్నాయి. విమర్శలు హద్దులు దాటుతున్నాయి. ఈ సమస్య తీవ్రం కాకముందే తాత్కాలికంగా మూసీ ప్రాజెక్టును పక్కన పెట్టి చర్చించాలని పలువురు మేధావులు సైతం సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొత్తలో నాటి కెసిఆర్ ప్రభుత్వ అవినీతిపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. అప్పులు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలు బాగా బయటకు వచ్చాయి. వీటిపైనే దృష్టి పటెట్ఇ ఉంటే బాగుండేది. ఈ రెండు విషయాలు ప్రభుత్వ ప్రాధాన్యం నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. కేవలం ఇప్పుడంతా మూసీ ప్రాజెక్ట్‌పై రాజకీయం నడుస్తోంది. ఓ రకంగా చెప్పాలంటే సీఎం రేవంతే ప్రతిపక్ష బీఆర్ఎస్,బిజెపిలకు ఆయుధాలు అందిస్తున్నారని అన్నారు. మూసీతో విపక్షాలు గట్టిగానే వినిపిస్తున్నాయి. సిఎం రేవంత్ కూడా ఏమాత్రం దూకుడు తగ్గించుకోవడానికి సిద్దంగా లేరు. హైదరాబాద్‌లో హడలెత్తిస్తున్న హైడ్రా, మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఇళ్లపై బుల్డోజర్ల వంటి కార్యక్రమాలపై ఇప్పుడు సమీక్షించు కోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ నిర్ణయాలు ఎప్పుడైనా ప్రజామోదంగానే ఉండాలి. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేతలు అందుకు కారకులైన మాజీ సీఎం కేసీఆర్‌ను, బిఆర్ఎస్ నేతలను ఇరికిస్తారని ప్రచారం జరిగింది. అయితే అలాంటిదేఈ లేదని తేలపోయింది. ప్రభుత్వ ఆర్థిక వనరులు, ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా సిఎం రేవంత రెడ్డి మాట్లాడుతున్నారు. ఇకపోతే కాంగ్రెస్ రుణమాఫీ కూడా ఎదురుదిరుగుతోంది. కాంగ్రెస్ రూ.2 లక్షల రుణమాఫీ చేసిందని ప్రభుత్వం అంటోంది. అయితే జరగలేదని విపక్షం అంటోంది. ఈ వఙషయంలో విపక్షబీఆర్ఎస్‌కు కాంగ్రెస్సే ఆయుధం సమకూర్చిన్లలైంది. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇబ్బడిముబ్బడిగా హామీలిచ్చిందని వాటిని అమలు చేయడం లేదని బిజెపి, బిఆర్ఎస్ నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అటు హైడ్రా, మూసీ, ఇటు రైతు రుణమాఫీ తదితర పనులతో కొంత ప్రజా వ్యతిరేకత మొదలైందని చెప్పాలి. ఇకపోతే ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ ఇచ్చిందని , కానీ రేవంత్ విషయంలో అది జరగడం లేదని అంటున్నారు. మంత్రులు ఎవరికి వారే ముఖ్యమంత్రులుగా వ్యవహరి

స్తున్నారు. కాంగ్రెస్ చేస్తున్న తప్పిదాలు బీఆర్ఎస్‌కు అందివచ్చిన అవకాశంలా మారాయి. తమది నిర్మాణాత్మక ప్రభుత్వం అయితే కాంగ్రెస్‌ది కూల్చివేతల ప్రభుత్వం అంటూ కెటిఆర్ విమర్శలు గుప్పిస్తు న్నారు. ఎన్నికల వరకు ఊపుమీదున్న బీజేపీ ప్రధాన ప్రతిపక్షంగా ఎదగలేకపోతోంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై హైకోర్టులో

# డిజిటల్ కార్డులతో బహుళ ప్రయోజనం

## రేషన్, ఆరోగ్యం, పింఛన్.. అన్నింటికీ ఒకటే కార్డు- అందుబాటులోకి వస్తే పలు సమస్యలకు చెక్

హైదరాబాద్,అక్టోబర్5(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి అందించే ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పన కసరత్తు తుది దశకు చేరుకుంది. ఏకీకృత కార్డు ద్వారా సంక్షేమ కార్యక్రమాలు అందాలన్న లక్ష్యంతో చేపట్టిన కార్డు ద్వారా మేలు జరుగనుంది. రేషన్, ఆరోగ్యం, పింఛన్.. అన్నింటికీ ఒకటే కార్డు ఉండాలన్న సంకల్పంతో ప్రక్రియను చేపట్టారు. కార్డుపై కుటుంబ యజమాని ఫొటో కూడా ఉంటుంది. కుటుంబ యజమానిగా మహిళనే గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో కార్డుపై వారి ఫొటోనే ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రజల వివరాలు నమోదు కానున్నాయి. ప్రధానంగా ఆరోగ్య, ఆర్థిక వివరాలు నమోదు చేస్తారు. నాలుగు రాష్టాల్లో అధ్యయనం చేసిన అధికారులు అక్కడ అనుసరిస్తున్న విధానాలను సీఎంకు వివరించారు. వీటిలో మెరుగైన అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ రూపొందిస్తున్న డిజిటల్‌కార్డు దాదాపు ఓ కొలిక్కి వచ్చినట్లు సమాచారం.కార్డులో ఏయే అంశాలు ఉండాలి.. ముందుగా ఏ పథకాలను ఇందులో చేర్చాలన్న విషయాలపై ప్రభుత్వం ప్రాథమికంగా ఓ అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ప్రత్యేకంగా ఓ క్యూఆర్ కోడ్ ఉంటుంది. అదేవిధంగా కుటుంబం మొత్తానికి ఆధార్ తరహాలో ఓ ప్రత్యేక సంఖ్య ఉంటుంది. ఆ కుటుంబంలోని సభ్యులకు ఒక్కొక్కరికి విడివిడిగా ప్రత్యేక సంఖ్య ఇస్తారు. గత పది రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్డుల రూపకల్పనపై ఉన్నతాధికారులతో ఐదారు సమావేశాలు నిర్వహించారు. అక్కడి వాటిలో మేలైన అంశాలను తీసుకుంటూ కార్డు రూపకల్పన దాదాపు కొలిక్కి వచ్చినా కొంతమేర మార్పుచేర్పులు జరిగే అవకాశాలున్నాయి. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్టు సర్వేను ఈనెల 3న సీఎం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ కార్డులో తొలుత రేషన్, మహాలక్ష్మి పథకాల లబ్ధిదారులను అనుసంధానం చేయనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ఇప్పటికే 89 లక్షలకుపైగా రేషన్ కార్డులున్నాయి. తొలుత ఈ కార్డులు, అందులో లబ్ధిదారుల్ని డిజిటల్ కార్డుల్లో చేరుస్తారు. కొత్తగా ఇచ్చే రేషన్ కార్డుల వివరాల్ని ఆ తర్వాత చేర్చనున్నట్లు సమాచారం. అదేవిధంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ అమలవుతోంది. వీరి వివరాల్ని కూడా డిజిటల్ కార్డులో తొలి దశలోనే అనుసంధానించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆ తర్వాత రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, పింఛన్ల పథకాలు, లబ్ధిదారుల్ని డిజిటల్ కార్డులో చేర్చే అవకాశాలున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో రేషన్‌కు ఒకటి.. ఆరోగ్యానికి మరోటి.. ఇతర పథకాలకు ఇంకోటి.. ఇలా వేర్వేరుగా కార్డులు ఉన్నాయి. ఇక నుంచి ఒకే కార్డులో లబ్ధిదారులు అర్హత కలిగిన అన్ని సంక్షేమ పథకాల వివరాలు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డును తీసుకువస్తోంది. ఒకే రాష్ట్రం.. ఒకే కార్డు(వన్ స్టేట్. వన్ డిజిటల్ కార్డ్) విధానంతో ముందుకు వెళుతోంది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ కన్వీనర్‌గా సీనియర్ అధికారులతో ప్రత్యేక కమిటీ వేసింది. అధికారుల బృందం సెప్టెంబరు 25 నుంచి 27 వరకు రాజస్థాన్, కర్ణాటక, హరియాణా, మహారాష్ట్రల్లో అధ్యయనం చేసి వచ్చి సీఎంకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. రేషన్ దుకాణానికి వెళ్లి అక్కడ ఫ్యామిలీ డిజిటల్ కార్డులోని




క్యూఆర్ కార్డును స్కాన్ చేస్తే.. ఆ కుటుంబానికి రేషన్ కార్డు ఉందా? లేదా? ఉంటే కార్డు రకాన్ని బట్టి అందులో ఎంతమంది పేర్లు ఉన్నాయి.. వారికి ఎన్ని కిలోల బియ్యం, గోధుమలు, చక్కెర ఇవ్వాలి.. ఈ వివరాలన్ని తెలిసిపోతాయి. ఇదే కార్డుతో ఆసుపత్రికి వెళ్తే రాజీవ్ ఆర్యోగశ్రీకి అర్హులా లేదా.. తెలుస్తుంది. ఆర్టీసీలో మహిళల ఉచిత ప్రయాణానికీ ఈ కార్డు ఉపకరిస్తుంది. ఉదాహరణకు ఒక కుటుంబంలో తల్లి, ఇద్దరు కుమార్తెలు ఉంటే.. ముగ్గురు మూడు ఆధార్ కార్డులు పట్టుకుని ప్రయాణించాలి.

అదే ఈ కార్డులోని క్యూర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ కుటుంబంలో ఉచిత ప్రయాణానికి అర్హులైన వారి వివరాలన్నీ వస్తాయి. అదేవిధంగా భవిష్యత్‌లో ఏదైనా పథకం కోసం దరఖాస్తు చేయాల్సి వస్తే పదేపదే ఆధార్ సమర్పించడం వంటి వ్యయప్రయాసలు ఉండవని ఓ అధికారి తెలిపారు. డిజిటల్ కార్డులోని ఆ కుటుంబసభ్యుడి, సభ్యురాలి యూనిక్ సంఖ్యను నమోదు చేస్తే సరిపోతు ందన్నారు. ఇది ఓ రకంగా బహుళ ప్రయోజనకారి కానుంది.

# దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ

## ఇప్పటికే వరుస ఎన్‌కౌవంటర్లలో 171 మంది హతం- ప్రత్యేక బలగాలతో గాలింపుతో ఉనికికి సవాల్

ఖమ్మం,అక్టోబర్5:దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బ తగులుతోంది. జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్లతో భారీ మావోయిస్టులు హతమవుతున్నారు. మవోయిస్టులను ఏరివేసేందుకు పోలీసులు ప్రత్యేక వ్యూహాలను రచిస్తున్నారు. వారిని పూర్తిగా అంతమొందించేందుకు అడవుల్లో జల్లెడ పడుతున్నారు. గత కొద్ది రోజులుగా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి మావోయిస్టులను మట్టుబెడుతున్నారు. ఎన్‌కౌంటర్‌తో ఈ ఏడాది ఇప్పటివరకు దంతెవాడ, నారాయణపూర్‌తో సహా ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ ప్రాంతంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రతా దళాలు 171 మంది మావోయిస్టులను హతమార్చాయని పోలీసు అధికారులు తెలిపారు. 2026 నాటికి ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో మావోయిస్టులను అంతమొందించేందుకు ప్రభుత్వం కొత్త వ్యూహాన్ని రూపొందించింది. దీని కింద మరో 4 సీఆర్పీఎఫ్ బెటాలియన్లను బస్తర్‌లో మోహరిస్తున్నారు. బస్తర్‌లోని వివిధ జిల్లాల్లో సుమారు 4 వేల మంది సైనికులు నక్సల్ ఫ్రంట్‌లో మోహరిస్తారు. వీటిలో జార్ఖండ్ నుంచి 3, బీహార్ నుంచి 1 బెటాలియన్‌లను పంపుతున్నారు. తాజాగా శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లో భారీగానే మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై భద్రతా బలగాలు శుక్రవారం భారీ ఆపరేషన్ నిర్వహించాయి. దంతేవాడ-నారాయణపూర్ జిల్లా సరిహ ద్దులో భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు 40 మంది నక్సలైట్లు హతమైనట్లు సమాచారం. ఇప్పటివరకు 30 మంది మృతదేహాలను పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది.

దీంతో పాటు భారీ సంఖ్యలో ఆటోమేటెడ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలోని అబుజ్మద్ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. నారాయణపూర్-దంతెవాడ సరిహద్దులోని మాద్ ప్రాంతంలో నక్సలైట్ల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నక్సలైట్లు పెద్ద ఎత్తున బీభత్సం సృష్టించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారన్న పక్కా సమాచారంతో పెద్ద ఎత్తున భద్రతా బలగాలు రంగంలోకి దిగారు. అయితే జవాన్లు రావడం చూసి నక్సలైట్లు కాల్పులు ప్రారంభించారు. సైనికులు కూడా ప్రతీకారం తీర్చుకున్నారు. భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో దాదాపు 30 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు భద్రతా బలగాలు తెలిపాయి. నిన్న ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లో 40 మంది హతమైనట్లు అంచా వేయగా, ఇంకా ఎక్కువ మందే హతమై ఉంటాయరని బలగాలు భావిస్తున్నాయి. ఎంత మంది నక్సలైట్లు హతమయ్యారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.

ఈ సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని సమాచారం. ఘటనా స్థలం చుట్టుపక్కల అన్ని ప్రాంతాల్లో విచారణ కొనసాగుతోంది. నిన్న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేతలు హతమైనట్లు సమాచారం.

ఈ కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి నంబళ్ల కేశవరావు, మిలిటరీ కమిషన్ ఇనఛార్జ్ ఆశన్న కూడా ఉన్నట్లు సమాచారం. అయితే నంబళ్ల కేశవరావు, ఆశన్న హతమయ్యారా లేక తప్పించుకున్నారా? అనేదానిపై క్లారిటీ రావాల్సి ఉంది. వీరి ఆచూకీపై పోలీసులు ఇంకా స్పందించలేదు.

# తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

### ఆకట్టుకుంటున్న కళాబృదందాల ప్రదర్శనలు

తిరుమల,అక్టోబర్5(ఆర్ఎన్ఎ): తిరుబమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. వరుసగా రెండోరోజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇకపోతే బ్రహ్మోత్సవాల్లో కళాబృందాల ఆటపాటలు వర్ణనాతీతం. మాడవీధుల్లో వారు స్వామి ఊరేగింపు ముందు చేసే విన్యాసాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. మొదటి రోజైన శుక్రవారం రాత్రి పెద్ద శేష వాహన సేవలో టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళా బృందాల ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మికానందం కలిగించాయి. వివిధ ప్రాంతాలకు చెందిన 14 కళాబృందాలలో 410 మంది కళాకారులు ప్రదర్శనలిచ్చారు. ఒరిస్సాకు చెందిన ఒడిస్సీ నృత్యం, తమిళనాడుకు చెందిన లతారవి ఆధ్వర్యంలో మయూర నృత్యం, కేరళ రాష్ట్రానికి చెందిన వీణ బృందం యక్షగానం, కర్నాటక కళా రూపమైన వీరగాశను చేతన్ బృందం అద్భుతంగా ప్రదర్శించారు. శ్రీకాకుళం నుండి శ్రీమతి దుర్గా భవానీ, తిరుమల నుండి శ్రీనివాసులు, రాజమండ్రి నుండి శ్రీసురేష్ బాబు, తిరుపతి బాలమందిర్ విద్యార్థులు కోలాటాలతో మంత్ర ముగ్ధులను చేశారు. హైదరాబాదుకు చెందిన శ్రీమతి లక్ష్మీదేవి బృందం ఒగ్గుడోలుతోను, తిరుపతికి






చెందిన డాక్టర్ మురళీకృష్ణ బృందం మోహినీయట్టంతోను, కర్నాటకకు చెందిన శ్రీమతి వనీష బృందం పటకునిత కళా విన్యాసం, శ్రీ రవికుమార్ చిలిపిలి గొంబె నృత్యం, శ్రీ నాగేంద్ర బృందం కంసాలి రూపకంతో తమ అద్భుతమైన ప్రదర్శనలతో భక్తులకు నయనానందాన్ని కలిగించారు. ఇదిలావుంటే తిరుమల శ్రీవారి ఆలయంలో శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణంతో సాలకట్ల బ్రహ్మోత్సవాలకు వైభవంగా నాంది పలికారు. తొలిరోజు రాత్రి శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామి పెద్దశేష వాహనంలో నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. అంతకుముందు ఆలయంలో నిత్యపూజాదికాల అనంతరం ప్రధాన అర్చకులు వరుసగా శ్రీదేవి, భూదేవి, మలయప్ప, ఇతర దేవతలు, కంకణ భట్టాచార్యులైన గోవిందాచార్యులు, టీటీడీ ఈవో శ్యామలరావుకు కంకణ ధారణ చేశారు. మధ్యాహ్నం 3గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామిని



బంగారు తిరుచ్చిలో మాడవీధుల్లో ఊరేగించారు. ధ్వజపటాన్ని కూడా ఊరేగిస్తూ బ్రహ్మోత్సవాలకు దేవతలందరికీ ఆహ్వానం పలికారు. సాయంత్రం 5.45- 6గంటల మధ్య మీనలగ్నంలో ధ్వజారోహణ నిర్వహించడంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. శ్రీవారికి సిఎం చంద్రబాబు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు.

# హెల్మెట్ వాహనదారుడు మరియు వెనుక కూర్చున్న వ్యక్తి తప్పనిసరిగా పెట్టుకోవాలి ట్రాఫిక్ సిఐ షణ్ముఖరావు

విశాఖపట్నం అక్టోబర్ 5 ప్రజా ఫోకస్ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం హార్బర్ విభాగం ట్రాఫిక్ సిఐ ఎస్ షణ్ముఖరావు వాహనదారులను హెచ్చరించారు. ఆ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. వరస రోడ్డు ప్రమాదాలలో హెల్మెట్ దారుణ లేకుండా ఉండేవారే ఎక్కువగా చనిపోతున్నారని కొన్ని సర్వేలు వెల్లడించాయని ఆయన అన్నారు. ఈ మేరకు ఇదే అంశంపై సిటీ పోలీస్ కమిషనర్ శంకాబ్రత బగ్చి పలు సూచనలు తెలియజేశారని ఆయన అన్నారు. హెల్మెట్ ను వాహనదారులు పోలీసువారి నుంచి రక్షణ కోసం పెట్టుకోకూడదని తమ రక్షణ కోసం పెట్టుకోవాలని సూచించారు. ఈ మేరకు నేవెల్ డాక్ యార్డ్ లో ఓ ఉద్యోగి వాహనం ప్రయాణం చేస్తుండగా తలకు బలమైన గాయం తగలడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే ఆ సమయంలో మృతుడు హెల్మెట్ పెట్టుకున్నాడు తప్ప హెల్మెట్ ని లాక్ చేయడం మర్చిపోవడంతో కింద పడిపోయిన వెంటనే హెల్మెట్ పక్కకు వెళ్లిపోయింది ఆ సమయంలో హెల్మెట్ అతనికి రక్షణ ఇచ్చేది




హెల్మెట్ ని ఫ్యాషన్ గా కాకుండా రక్షణ కవచంగా ప్రతి ఒక్కరు మలుచుకోవాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ నెల నుంచి వాహనదారుడు మరియు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించే నిబంధన తీసుకొచ్చామని సిటీలో ఇప్పటికే ఆ నిబంధన కొనసాగుతుందని ఆయన తెలియజేశారు. హెల్మెట్ పెట్టుకోకపోతే 1035 రూపాయలు అపరాధ రుసుము వేయడం జరుగుతుందని, అలాగే మూడు నెలలు లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ విషయాన్ని గమనించి ట్రాఫిక్ వారి నిబంధనలకు సహకరించాలని ఆయన కోరారు. ఇప్పటివరకు పారిశ్రామిక ప్రాంతంలో 1500 మంది వాహన చోదకుల లైసెన్స్ సస్పెండ్ చేయడం జరిగిందని సమాచారం తెలిపారు.

# నేడు జర్నలిస్టుల దసరా సంబరాలు

## అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహణ

## ఉదయం నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు



విశాఖపట్నం అక్టోబర్ 5

ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్, ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో ఆదివారం విజయదశమి(దసరా) సంబరాలు ను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్టు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర అధ్యక్షుడు పి.నారాయణ్ తెలిపారు. ఈ మేరకు శనివారం డాబాగార్డెన్స్ వద్ద ఒక ప్రైవేట్ హెటల్‌లో మూడు యూనియన్ల కార్యవర్గాలు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దసరా సంబరాలు ఏర్పాట్లపై వీరంతా చర్చించారు. అనంతరం ఇందుకు సంబంధించిన వివరాలను గంట్ల శ్రీనుబాబు, నారాయన్‌లు వెల్లడించారు. ఆదివారం ఉదయం అల్పహారంతో దసరా సంబరాలు ప్రారంభమవుతాయన్నారు. అనంతరం నగరానికి చెందిన వివిధ సంస్థల కళాకారులతో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు.జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక లక్కీడిప్‌ను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం విందు భోజనంతో పాటు మిఠాయిల పంపిణీ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు దసరా సంబరాల్లో పాల్గొని జయప్రదం చేయాలని వీరు కోరారు. ఈ సమావేశంలో బ్రాడ్‌కాస్ట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఇరోతి ఈశ్వరరరావు, మధన్, ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎ.సాంబశివరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రవికుమార్, పితాని ప్రసాద్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్‌మోహన్, శ్రీనివాసరావుతో పాటు ఆయా కార్యవర్గాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరైయ్యారు.

. విశాఖపట్నం అక్టోబర్ 5 నగరంలో సెరిబ్రల్ పాల్సీ అవగాహన మరియు చికిత్స శిబిరం, ర్యాలీ ప్రారంభించిన రాష్ట్ర బీజేపీ నాయకులు. మాజీ ఎం. ఎల్. సి. పి. మాధవ్ నగరంలో మద్దిలపాలెం లో గల లాల్ నాయక్ ట్రస్ట్ అద్వర్యంలో మరియు ఇండియన్ అకాడమీ ఆఫ్ సెలబ్రెల్ పాలసీ సంయుక్తంగా నిర్వహించిన అవగాహన మరియు చికిత్స శిబిరానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు అయిన మాజీ ఎమ్మెల్సీ మాధవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఇటువంటి కార్యక్రమాలు ప్రజలకు తెలిసేలా అవగాహన సదస్సులు మరియు ర్యాలీ నిర్వహించడం పట్ల అయన సంతోషం వ్యక్తం చేశారు. ఎమర్జెన్సీ వైద్యులు డాక్టర్ కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ శరధన్ ఫ్యాన్సీ ఇంగ్లీష్ మందులు వాడుతూ ఆక్యూ ప్రెషర్ చేస్తూ ఉండటం వల్ల క%శీ%డరాలబిగుతుగ ఉన్నవి రిలీజ్ అవుతాయి మరియు రక్త ప్రసరణ సక్రమంగా జరుగుటకు దోహదపడుతుందని అన్నారు. ప్రీతి హెల్త్ కేర్ డాక్టర్ వైద్యరత్న డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సాధారణంగా ఈ సెరిబ్రల్ పాల్సీ ఐదు సంవత్సరాల చిన్నపిల్లల నుంచి ఎక్కువగా కనిపిస్తుంది. వారి తల్లిదండ్రుల పరిస్థితి దయనీయంగా ఉంటుంది

.వారిని అనుక్షణం కంటికి రెప్పలా చూసుకోవాలి.దీని ప్రభావం కంటిచూపు వినికిడి, మెదడుపై కూడా చూపిస్తుంది. చిన్న వయసులోనే గుర్తించి తగిన ప్రత్యామ్నాయ చికిత్సలు చేసిన యెడల వారు కోలుకుంటారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. భీమవరానికి చెందిన డాక్టర్ బండి బాల శ్రీనివాస్ (ఎం పి. టి. న్యూరో ) మాట్లాడుతూ ఈ వ్యాధిపై సమగ్ర పరిశోధనలు జరుపుతూనే ఉన్నారు. అందులో భాగంగా మేము కూడా ఎంతోమంది పసిపిల్లలకు ఈ వ్యాధి నుండి




విముక్తి చేసాము. తెలుగుదేశం కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి వంద రోజులో చికిత్సలేదని వదిలేయకుండా ఆక్యూ ప్రెషర్, ఆక్యూ పంక్చర్ వైద్యంతో నయం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో లాల్ నాయక్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఆర్ నాయక్, హెూమియో వైద్యులు డా. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఏపీజేఎఫ్ రాష్ట్రస్థాయి సమావేశం...

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారేళ్ళ వంశీకృష్ణ.



విజయవాడ అక్టోబర్ 5

విజయవాడ నగరంలోని పున్నమి ఘాట్ దగ్గర ఉన్న హరిత రిసార్ట్స్ ఐలాండ్ లో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫొరం (ఏపీజేఎఫ్) రాష్ట్ర సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం జనరల్ సెక్రెటరీ మారేళ్ల వంశీ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఏపీజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకి హెల్త్ కార్డులు , భీమా సౌకర్యం మరెన్నో సేవా కార్యక్రమాలు, వారి అభ్యున్నతికి కృషి చేసిందని తెలిపారు. రాష్ట్రంలోని మరియు అన్ని జిల్లాల నుంచి అడహక్ కమిటీగా ఏర్పాటు చేశారు. రాష్ట్ర నాయకులు అన్నవరపు బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జిల్లాలు మరియు నియోజకవర్గ స్థాయిలలో జిల్లా కమిటీలు వేసి యూనియన్ ని బలోపేతం చేయాలని తెలిపారు. మరణించిన పాత్రికేయులకు, ఏపీజేఎఫ్ సభ్యులకు నాయకులకు, రాష్ట్ర కమిటీ సంతాపము తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు మరియు రాష్ట్ర నాయకులు ఏపీజేఎఫ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కొనకళ్ల నారాయణ

అమరావతి: ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్‌గా కొనకళ్ల నారాయణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రులు కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్ పలువురు తెదేపా నేతలు కొనకళ్లను సత్కరించి అభినందనలు తెలిపారు.

కొనకళ్ల నారాయణ గతంలో రెండు సార్లు మచిలీపట్నం ఎంపీగా పనిచేశారు. తెదేపా, జనసేన, భాజపా కూటమి పొత్తులో మచిలీపట్నం ఎంపీ సీటు జనసేనకు కేటాయించడంతో నారాయణకు టికెట్ దక్కలేదు.



దీంతో అధిష్ఠానం అయనను ఆర్టీసీ ఛైర్మన్‌గా నియమించింది.

# పరవాడ మండలంలో జెఎన్ ఫార్మసిట వద్ద శనివారం సిఐటియు ఆధ్వర్యంలో

విశాఖపట్నం అక్టోబర్ 5ఉచిత ఇసుక హామీ తక్షణమే అమలు చేయాలని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. అందరికీ ఇసుక అందుబాటులోకి తెచ్చి, అవినీతిని అరికట్టి, భవన నిర్మాణ కార్మికులకుఉపాధి చూపాలని, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించాలని గని శెట్టి ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం కాలంలో ఇసుక లభించకపోవడం, రేట్లు పెరిగి విచ్చలవిడి అవినీతి వలన ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి ఏర్పడిందని గుర్తు చేశారు. ప్రజా సమస్యలు పట్టకుండా కనీసం భవన నిర్మాణాలు చేస్తున్న ప్రజలకు గాని, ఈ రంగంపై ఆధారపడిన కార్మికులకు గాని ప్రయోజనం లేకుండా చేయడంతో ఆ ప్రభుత్వంపై ఆగ్రహంతో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం ఓటమి ఎన్నికల్లో ఉచితంగా ఇసుక ఇస్తామని హామీ ఇచ్చింది ఈ హామీ నేడు అమలు చేయకపోవడం విచారకం˘మన్నారు. పూర్తికావస్తుందని ఇసుక విషయంలో గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా లేకుండా పోయిందని గని శెట్టి




విమర్శించారు. ఇసుక లభించడం లేదని, రవాణా చార్జీలు, ఇతర పేర్లు చెప్పి ఇసుక రేట్లు తగ్గించడం లేదని అన్నారు. కొన్నిచోట్ల అధిక ధరలతో విశాఖ కొనుకుం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నేతలు ఇసుకపై పెత్తనం చేస్తున్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి ఉండటం లేదని, ఇసుక విడుదల చేయడానికి ఇల్లు నిర్మాణాలకి ఇసుక అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజలకి అందుబాటులో ఉన్న ధరలతో ఇసుక అమ్మకాలు సాగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పోలమరశెట్టి వీరి నాయుడు, దుర్గారావు, మణి, రమణమ్మ, తదితరులు పాల్గొన్నార

# హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం.. గెజిట్ విడుదల

హైదరాబాద్: హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ(హైడ్రా)కి విస్తృతాధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు.ఈ మేరకు శనివారం రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఇకపై హైడ్రా (%న్ణ=ూ%) చేపట్టబోయే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధత లభించింది. ఏ చట్టం ప్రకారం ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసిందన్న ప్రశ్నలు తలెత్తడంతో.. జీహెచ్‌ఎంసీ చట్టం 1955ను సవరించింది. నగరంలోని జలాశయాలు, ఇతర ఆస్తులను కాపాడేందుకు అధికారిని లేదా సంస్థను ఏర్పాటు చేసే అధికారాన్ని ప్రభుత్వానికి కట్టబెడుతూ.. జీహెచ్‌ఎంసీ చట్టంలో కొత్తగా 374 బి సెక్షన్‌ను చేర్చింది. ఆ అర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోద ముద్ర వేయడంతో గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఈ ఆర్డినెన్స్ తో హైడ్రా మరింత బలోపేతంకానుంది. ఈ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది. అప్పటివరకు హైడ్రాకు ఈ ఆర్డినెన్స్ రక్షణగా ఉండనుంది.ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆర్డినెన్స్‌పై గవర్నర్ పలు సందేహాలు వ్యక్తం చేయగా.. పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ నివృత్తి చేయడంతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోద ముద్ర వేశారు






# జోరుగా ఆన్‌లైన్ సేల్స్..

## వారంలో ?54 వేల కోట్లు.. డిమాండ్ వీటికే!

పండగ సీజన్ సందర్భంగా ఆన్‌లైన్ సేల్స్ జోరుగా సాగుతున్నాయి. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రముఖ ఇ-కామర్స్ సంస్థలు తీసుకొచ్చిన ఫెస్టివ్ సేల్స్‌లో భారీగా విక్రయాలు నమోదవుతున్నాయి.వీటిల్లో మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు ముందు వరుసలో నిలుస్తున్నాయి. సెప్టెంబర్ 26న ఈ రెండు కంపెనీలు సేల్స్ మొదలుపెట్టగా.. తొలి వారంలోనే (అక్టోబర్ 2 వరకు) సుమారు రూ.54వేల కోట్ల విలువైన అమ్మకాలు జరిగినట్లు డాటుమ్ ఇంటెలిజెన్స్ అనే సంస్థ నివేదిక పేర్కొంది. దసరా, దీపావళి సందర్భంగా మరికొన్ని రోజుల పాటు ఈ సేల్స్ కొనసాగనున్నాయి.గతేడాదితో పోలిస్తే తొలి వారంలో విక్రయాలు 26 శాతం మేర పెరిగినట్లు సదరు నివేదిక తెలిపింది. మొత్తం అమ్మకాల్లో దాదాపు 60 శాతం వాటా ఎలక్ట్రానిక్ ఉత్పత్తులదే కావడం గమనార్హం. వీటిల్లో మొబైల్ ఫోన్ల వాటా 38 శాతం కాగా.. ఇతర ఎలక్ట్రానిక్, కన్జూమర్ డ్యూరబుల్స్ వాటా 21 శాతంగా ఉంది. ఈ సేల్స్‌లో ఐఫోన్ 15తో పాటు, పాత ఐఫోన్ మోడళ్లకు మంచి గిరాకీ ఏర్పడినట్లు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. తక్కువ ధరలో తీసుకొచ్చిన శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్‌కు సైతం మంచి డిమాండ్ నెలకొందని పేర్కొంటున్నారు.

# ఫేక్ వెబ్‌సైట్లకు గూగుల్ చెక్..

## సెర్చ్ రిజల్ట్స్‌లో వాటికి వెరిఫైడ్ బ్యాడ్జ్




గూగుల్‌లో ఏ అంశం గురించి సెర్చ్ చేసినా దాని తాలూకా నకిలీ ఖాతాలు దర్శనమిస్తుంటాయి. అది కంపెనీ అధికారిక ఖాతానేనా? కాదా? అనే విషయం తెలియకపోవడంతో చాలా మంది మోసపూరిత ఖాతాలనే వినియోగిస్తున్నారు. దీంతో బాధితుల సంఖ్య పెరుగుతోంది. వీటిని అరికట్టేందుకు ప్రముఖ సెర్చ్ ఇంజిన్ గూగుల్ నడుంబిగించింది.

అందులోభాగంగా తన సెర్చ్ రిజల్ట్స్‌లో కనిపించే ఫలితాలకు వెరిఫైడ్ బ్యాడ్జ్ అందించేందుకు సిద్ధమైంది.'కంపెనీలకు సంబంధించిన అధికారిక ఖాతాలను గుర్తించేందుకు కొత్త ఫీచర్లు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రస్తుతం గూగుల్‌లోని నిర్దిష్ట వ్యాపారాల వెబ్‌సైట్ల పక్కనే చెక్ మార్క్‌లను చూపించేలా పరీక్షలు నిర్వహిస్తున్నాం" అని గూగుల్ అధికారులు వెల్లడించారు. ఇప్పటికే గూగుల్ సెర్చ్ ఫలితాల్లో మైక్రోసాఫ్ట్, మెటా, యాపిల్ కంపెనీల అధికారిక సైట్ లింక్ పక్కన బ్లూ వెరిఫైడ్ బ్యాడ్జ్ కనిపిస్తోందని ధవెర్జ్ నివేదించింది. టెస్టింగ్ దశలో కొందరు యూజర్లకు మాత్రమే ఈ ఫీచర్ అందుబాటులోకి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే గూగుల్ ఈ సదుపాయాన్ని ఇంకా రోలవుట్ చేయలేదు. సెబీ బాస్ చుట్టూ వివాదం.. సమన్లు జారీ చేసిన పార్లమెంటరీ ప్యానల్ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వాట్సప్‌ల్లో అధికారుల ఖాతాను గుర్తించేందుకు వెరిఫైడ్ బ్యాడ్జ్‌లు అందుబాటులోకి వచ్చాయి. వాటి సాయంతో ఫేక్ ఖాతాలను సులువుగా గుర్తిస్తున్నాం. ఇకపై అలాంటి సదుపాయమే గూగుల్ సెర్చ్ రిజల్ట్స్‌లోనూ కనిపించనుంది. మోసపూరిత కంటెంట్‌ను గుర్తించి వాటిని సెర్చ్ రిజల్ట్స్‌లో చూపించకుండా ఉండేందుకు గూగుల్ ఇప్పటికే ఆటోమేటెడ్ సిస్టమ్‌లను ఉపయోగిస్తున్న విషయం తెలిసిందే.

# మహిళల టీ20 ప్రపంచ కప్..

## శ్రీలంకను చిత్తు చేసిన ఆస్ట్రేలియా



మహిళల టీ20 ప్రపంచ కప్ లో ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. షార్జా వేదికగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 93 పరుగులే చేసింది. ఈ లక్ష్యఛేదనలో ఆస్ట్రేలియా తొలుత తడబడినా.. తర్వాత పుంజుకుని విజయాన్ని అందుకుంది. 14.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి టార్గెట్‌ని ఛేదించింది. ఓపెనర్ బెత్ మూనీ (43బీ 38 బంతుల్లో 4 ఫోర్లు) రాణించింది. ఎల్లీస్ పెర్రీ (17), ఆష్లీన్ గార్డ్‌నర్ (12) పరుగులు చేశారు. శ్రీలంకకు వరుసగా ఇది రెండో ఓటమి.శ్రీలంక బ్యాటర్లలో హర్షిత సమరవిక్రమ (23), నీలాక్షి డి సిల్వా (29), అనుష్క సంజీవని (16) పరుగులు చేయగా.. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. విష్మి గుణరత్నే(0), చమరి ఆటపట్టు (3), కవిషా దిల్హారి (5), హాసిని పెరీరా (6) ఘోరంగా విఫలమయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మెగాన్ షెట్ 3, మోలినెక్స్ 2, ఆష్లీ గార్డ్‌నర్, జార్జియా వేర్‌హామ్ తలో వికెట్ పడగొట్టారు.

# గుండె పగిలింది: టీమిండియా మాజీ క్రికెటర్ భావోద్వేగం





టీమిండియా మాజీ క్రికెటర్ సలీల్ అంకోలా ఇంట్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అతడి తల్లి మాలా అశోక్ అంకోలా(77) అనుమానాస్పద స్థితిలో కన్నుమూశారు. పుణెలోని తన ఫ్లాట్‌లో గొంతు కోసి ఉన్న స్థితిలో శవమై కనిపించారు.

మానసిక సమస్యలతో సతమతం

ఈ నేపథ్యంలో ఘటనాస్థలానికి చేరుకున్న స్థానిక పోలీసులు ఇరుగుపొరుగు వారిని ఆరా తీశారు. అనంతరం డీఎస్పీ సందీప్ సింగ్ గిల్ మాట్లాడుతూ..

"మాలా ఇంట్లో పనిచేసే వ్యక్తి ఫ్లాట్‌కి వచ్చి డోర్ కొట్టగా ఎవరూ తలుపుతీయలేదు. దీంతో సమీపంలో నివసించే బంధువులకు సమాచారం ఇచ్చింది.


తలుపు తెరిచి చూడగా మాలా విగతజీవిగా కనిపించారు. ఆమె గొంతు కోసి ఉంది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఆ గాయాలు తనకు తాను గానే చేసుకున్నట్లు కనిపిస్తోంది. అయితే, అన్ని కోణాల నుంచి దర్యాప్తు చేస్తున్నాం" అని తెలిపారు.కాగా మాలా అశోక్ అంకోలా గత కొన్నిరోజులుగా మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు గిల్ ఈ సందర్భంగా వెల్లడించారు. దీంతో తనకు తానుగానే గాయపరచుకున్నారా అన్న కోణంలో విచారిస్తున్నట్లు తెలిపారు.

అమ్మా.. హృదయం ముక్కలైంది

కాగా సలీల్ అంకోలా అంతర్జాతీయ క్రికెట్‌లో 1989- 1997 మధ్య భారత్‌కు ప్రాతినిథ్యం వహించాడు. ఒక టెస్టు, 20 వన్డేలు ఆడాడు. అనంతరం ఈ ఫాస్ట్‌బౌలర్ పలు హిందీ సినిమాలతో పాటు టీవీ షోలలో నటించాడు. కాగా తల్లి మరణాన్ని ధ్రువీకరిస్తూ.. 'అమ్మా' అంటూ గుండె పగిలినట్లుగా ఉన్న ఎమోజీతో ఆమె ఫొటోను సలీల్ అంకోలా సోషల్ మీడియాలో షేర్ చేశాడు.

# పాండ్యా బౌలింగ్‌పై టీమిండియా కోచ్ అసంతృప్తి!

**టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. శ్రీలంకతో టీ20 సిరీస్ అనంతరం భారత జట్టుకు దూరమైన హార్దిక్ పాండ్యా.. ఆదివారం నుంచి బంగ్లాదేశ్‌తో ప్రారంభం కానున్న మూడు టీ20ల సిరీస్‌తో మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. ఈ సిరీస్ కోసం ఇప్పటికే టీమిండియాతో కలిసిన హార్దిక్ పాండ్యా.. తొలి టీ20 వేదికైన గ్వాలియర్‌లో ముమ్మరంగా సాధన చేస్తున్నాడు. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టిన హార్దిక్ పాండ్యా.. గంటల కొద్దీ నెట్స్‌లో బంతులు వేసాడు. టీమిండియా నయా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్.. హార్దిక్ పాండ్యా బౌలింగ్‌ను పర్యవేక్షించాడు. అయితే హార్దిక్ బౌలింగ్ తీరుపై మోర్నీ మోర్కెల్ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. బౌలింగ్ విషయంపై హార్దిక్ పాండ్యాతో మోర్నీ మోర్కెల్ సుదీర్ఘంగా చర్చించాడని.. బౌలింగ్ శైలిలో కాస్త మార్పు చేసుకోవాలని సూచించినట్లు సమాచారం. హార్దిక్ పాండ్యా స్టంప్స్‌కు దగ్గరగా వెళ్లి బంతులు వేస్తున్నాడని గుర్తించి మోర్నీ మోర్కెల్.. పలు సలహాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. హార్దిక్ పాండ్యాకు సలహాలు ఇచ్చిన అనంతరం మోర్నీ మోర్కెల్ యువ పేసర్ల ప్రాక్టీస్‌ను పర్యవేక్షించాడు.ఐపీఎల్ సెన్సేషన్ మయాంక్ యాదవ్ ఈ టీ20 సిరీస్‌కు ఎంపికవ్వగా.. అతను ప్రధాన ఆకర్షణగా మారాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో గంటకు 150 కిలోమీటర్ల వేగంతో నిలకడగా బంతులేసి అందరి దృష్టిని ఆకర్షించిన మయాంక్ యాదవ్.. గాయంతో భారత్ తరపున ఆడే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. ఇప్పుడు గాయం నుంచి పూర్తిగా కోలుకొని బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికయ్యాడు. అతనితో పాటు మరో యువ పేసర్ హర్షిత్ రాణా కూడా బౌలింగ్ ప్రాక్టీస్ చేశాడు. టీ20 ప్రపంచకప్‌లో అత్యధిక వికెట్లు తీసిన అర్ష్‌దీప్ సింగ్ కూడా ముమ్మరంగా సాధన చేశాడు. బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ ఆడిన ఆటగాళ్లను టీ20 సిరీస్‌కు దూరంగా ఉంచారు. దాంతో కుర్రాళ్లతో కూడిన జట్టును సూర్యకుమార్ యాదవ్ నడిపించనున్నాడు.**



# రజనీ ఆరోగ్యమే మాకు ముఖ్యం




## దర్శకుడు లోకేశ్ కనగరాజ్

సూపర్ స్టార్ రజనీకాంత్ ఆరోగ్యం కంటే తమకు సినిమా ఎక్కువేమీ కాదని దర్శకుడు లోకేశ్ కనగరాజ్ అన్నారు. రజనీకాంత్ ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. చికిత్స అనంతరం కోలుకున్న ఆయన గురువారం రాత్రి ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఇదిలా ఉండగా, రజనీకాంత్ ఆరోగ్యం విషయంలో 'కూలీ' చిత్ర బృందాన్ని తప్పుబడుతూ పలు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిని ఉద్దేశించి చిత్ర దర్శకుడు లోకేశ్ కనగరాజ్ స్పందించారు. ఆయా వార్తల్లో నిజం లేదని.. అలాంటి ప్రచారాలు చూస్తుంటే ఎంతో బాధగా ఉందని అన్నారు. విషయంలో దర్శకుడు లోకేష్ కనగరాజ్ మాట్లాడుతూ.. సూపర్ స్టార్ రజనీకాంత్‌గారి అనారోగ్యం విషయంలో 'కూలీ' టీమ్‌పై వస్తున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదు. దాదాపు నెల రోజుల క్రితం వైజాగ్ షెడ్యూల్‌లో తన ఆరోగ్యం గురించి రజనీకాంత్ మాతో చెప్పారు. తానొక సర్జరీ చేయించుకోవాల్సి ఉందన్నారు. ఈ క్రమంలోనే మేము సెప్టెంబర్ 28 నాటికి ఆయనకు సంబంధించిన ముఖ్యమైన షూటింగ్ పోర్షన్ మొత్తం పూర్తి చేశాం. 30వ తేదీన ఆయన ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. నేను ఆయనతో మాట్లాడాను. ఆయన ఆరోగ్యం కంటే మాకు షూటింగ్ ముఖ్యం కాదు. కాబట్టి ఏదైనా విషయంపై పూర్తి అవగాహన వచ్చిన తర్వాతే ఇలాంటి వార్తలు రాయాలని కోరుతున్నానంటూ లోకేశ్ కనగరాజ్ చెప్పారు. అక్టోబర్ 15 తర్వాత రజనీకాంత్ తిరిగి 'కూలీ' సెట్లోకి అడుగుపెడతారని లోకేశ్ తెలిపారు.

# దక్షిణాదిలో హీరోయిన్‌లంటే చిన్నచూపే



కథానాయిక మాళవికా మోహనన్ దక్షిణాది చిత్రసీమలో హీరోలకు ఇచ్చినంత ప్రాధాన్యత నాయికలకు ఇవ్వరని, ఏ విషయంలోనూ పెద్దగా పట్టించుకోరని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది కథానాయిక మాళవికా మోహనన్. ఇటీవల విడుదలైన హిందీ చిత్రం 'యుద్రా'లో ఈ భామ నటనకు ప్రశంసలు దక్కాయి. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సౌత్ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడుతూ 'దక్షిణాదిలో హీరో కేంద్రంగానే సినిమాకు సంబంధించిన అన్ని వ్యవహారాలు జరుగుతాయి. కథానాయికలకు చాలా తక్కువ ప్రాధాన్యతనిస్తారు. సినిమా సక్సెస్ అయితే ఆ క్రెడిట్ మొత్తం హీరోకే ఆపాదిస్తారు. ఒకవేళ పరాజయం పాలైతే అందులో నటించిన హీరోయిన్‌ను అన్‌లక్కీ అని, ఆమె వల్లే సినిమా ఫ్లాప్ అయిందని మాట్లాడతారు' అని చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారాయి. తమిళ, మలయాళ, కన్నడ చిత్రాల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ సొగసరి 'రాజా సాబ్' చిత్రంతో తెలుగు చిత్రసీమకు పరిచయమవుతున్నది. ప్రభాస్‌తో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉందని, అభినయానికి ఆస్కారం ఉన్న మంచి పాత్ర ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పింది.





# తొలినాళ్లలో ఎంతో కష్టపడాల్సి వచ్చింది:



'యానిమల్' సినిమాలో నటించి విశేష క్రేజ్ సొంతం చేసుకున్నారు త్రిప్తి డిమ్రి. తన అందచందాలతో యూత్ ఆడియన్స్‌ను కట్టిపడేశారు. ఇటీవల 'బ్యాడ్ న్యూజ్' అంటూ విభిన్నమైన కథతో ప్రేక్షకుల ముందుకువచ్చారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో తనకు నటన గురించి ఏం తెలియదన్నారు. చదువులో రాణించలేకపోయాను. దీంతో మోడలింగ్ వైపు రావాలని నిర్ణయించుకున్నా. ఈ విషయం నా తల్లిదండ్రులకు చెబితే వారు అంగీకరించలేదు. అయినా పట్టుదలతో అడుగుపెట్టాను. ఇండస్ట్రీలోకి వచ్చిన తొలినాళ్లలో ఫొటోగ్రఫీ డైరెక్టర్, పాయింట్ ఆఫ్ వ్యూ షాట్ అంటే ఏంటో తెలియదు. అప్పటికి నేను నటనలో కనీసం ఓనమాలు కూడా నేర్చుకోలేదు. విభిన్నంగా ప్రయత్నించాలనుకున్నా. తోటి నటీనటులతో కలిసి ప్రతీ సన్నివేశాన్ని చర్చించేదాన్ని. ఇక్కడికి వచ్చి సరైన నిర్ణయం తీసుకున్నానా అని ఎన్నోసార్లు ఆలోచించాను. 'లైలా మజ్ను' సమయంలో సెట్స్‌లో ప్రతిరోజూ ఏడ్చేదాన్ని. వాళ్లు చెప్పే భాష నాకు అర్థమయ్యేది కాదు. ఇంటికెళ్లి పాత్ర డైలాగులు ప్రాక్టీస్ చేసేదాన్ని' అంటూ కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం త్రిప్తి మూడు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనీస్ బజ్మీ దర్శకత్వంలో కార్తీక్ ఆర్యన్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. విద్యాబాలన్, మాధురీదీక్షిత్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ ఏడాది దీపావళికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు 'ధడక్ 2' లోనూ త్రిప్తి కనిపించనున్నారు.



# తెలుగు సినిమా అంతా నా వెనక నిలబడింది: నాగ్



నేను ఎప్పుడూ కూడా చాలా బలమైన వ్యక్తినని అనుకుంటూ ఉంటాను. ఇక నా కుటుంబ రక్షణ విషయానికి వస్తే, నేనొక సింహాన్ని. అదృష్టవశాత్తూ మొత్తం తెలుగు చలనచిత్ర పరిశ్రమ మాకు అండగా నిలబడేందుకు ముందుకు వచ్చింది. ఇది మా నాన్నగారి గొప్పతనం, ఆశీస్సులుగా భావిస్తున్నాను అంటూ తాజాగా కింగ్ నాగార్జున నుండి ఓ మెసేజ్ వచ్చింది. తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వివాదస్పద కామెంట్స్ ఎంతగా వైరల్ అయ్యాయో తెలిసిందే. కేటీఆర్‌ని టా÷–గ్గ్÷ట్ చేసే క్రమంలో ఆమె అక్కినేని ఫ్యామిలీపై కూడా కొన్ని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై అక్కినేని ఫ్యామిలీ అంతా రెస్పాండ్ అయింది. అక్కినేని ఫ్యామిలీనే కాదు.. మొట్టమొదటిసారి తెలుగు సినిమా ఇండస్ట్రీ కూడా ఒక్క తాటిపైకి వచ్చి కొండా సురేఖ కామెంట్స్‌ని ఖండించారు. కొందరైతే ఆమెపై ధ్వజమెత్తారు కూడా. ఈ విషయంపై మంత్రి కొండా సురేఖపై నాగార్జున పరువునష్టం దావా కూడా వేశారు. అయితే.. కింగ్ నాగార్జునకు ఇండస్ట్రీ మొత్తం సపోర్ట్ చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం. అయితే ఇదే నాగార్జున గతంలో ఒకసారి తెలుగు సినిమా ఇండస్ట్రీ కష్టాలలో ఉన్నప్పుడు చేసిన కొన్ని కామెంట్స్‌ని నెటిజన్లు బయటికి తీస్తున్నారు. ఏపీకి వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు తెలుగు సినిమా ఇండస్ట్రీని ఎన్ని ముప్పుతిప్పలు పెట్టాడో తెలిసిందే. మరీ ముఖ్యంగా సినిమా టికెట్ల ధరల విషయంలో దారుణంగా ప్రవర్తించి, సామాన్యుడికి వినోదం అందాలంటూ నానా యాగీ చేశారు. ఆ టైమ్‌లో నాగార్జున సినిమా విడుదలవుతుండగా.. ఓ రిపోర్టర్‌లో ఈ టికెట్ల ధరలతో మీకు ఇబ్బంది లేదా? అంటే నాకేం ఇబ్బంది లేదు.. నా సినిమాకు ఆ టికెట్ల ధరలు ఓకే అంటూ.. ఇండస్ట్రీ అంతా ఇబ్బంది పడుతున్న సమయంలో నా దారి నాదే అనేలా స్పందించారు. ఇప్పుడదే వీడియోను నెటిజన్లు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు.

Edited, Printed Published & Owned by KUKKLA RAJU, Printed at: VARNITHA PRINTING PRESS, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: KUKKLA RAJU. RNI NO TELTEL/2022/82307 Cell: 9032191112 Email: telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net